RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 12 జూలై 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:37

## బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ ప్లాన్ : రాహుల్ గాంధీ



భువనేశ్వర్, జులై 11(భారత్ సమాచార్)కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్?లో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, బీజేపీకి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని విమర్శించారు."కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐదుగురు పెట్టుబడిదారుల కోసం పనిచేస్తుంది. దేశంలోని నిరుపేద ప్రజల కోసం పనిచేయట్లేదు. జల్, జమీన్?, జంగల్? (నీరు, భూమి, అడవి) ఎప్పటికీ గిరిజనులకు సొంతం. అటవీ హక్కు పట్టాలను గిరిజనులకు ఒడిశా ప్రభుత్వం ఇవ్వడం లేదు. పెసా, ట్రైబల్? బిల్లులను గిరిజనుల కోసం కాంగ్రెస్ తీసుకువచ్చింది. వాటిని అమలు చేసి గిరిజనుల భూమి వారికే దక్కేలా చేస్తాం. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం, గత పాలకులైన బీజేడీ వారిలాగే ఒడిశాను దోచుకుంటుంది.అని అన్నారు

## హైదరాబాద్ కాన్సూల్ జనరల్ - అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. వార్తా 2 లో



## ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు


సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు ,మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.


కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ,దేవాదాయ శాఖ కమిషనర్ ,ఇతర అధికారులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జంట నగరాల్లో ఆషాఢ మాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గత నెల 26 న గోల్కొండ జగదాంబ తొలి బోనాలు ప్రారంభమై జూలై 1 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరిగింది. ఆదివారం 13 వ తేదీ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరుగుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లష్కర్ బోనం సమర్పిస్తారు. ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం అవసరం. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవి. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా. గవర్నర్ గారు సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు. 13 న బోనాలు ,14 భవిష్యవాణి రంగం కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ ప్రజల బాగు కోసం ఆషాఢ మాస బోనాలు వేడుకగా జరుపుకోవాలని అన్నారు.

## 14 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ





వార్తా 2 లో

## కల్తీ కల్లు తాగి నిమ్స్, గాంధీ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు.



నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి,

నిమ్స్, గాంధీ డాక్టర్లు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

పేషెంట్ల కండీషన్‌ను డాక్టర్లు మంత్రికి వివరించారు.

ప్రస్తుతం నిమ్స్‌లో 35 మంది, గాంధీలో 18 మంది చికిత్స పొందుతున్నారని అధికారులు మంత్రికి తెలిపారు.నిమ్స్‌లో ఉన్న 35 మందిలో ఐదుగురిని ఈరోజు డిశ్చార్జ్ చేస్తున్నామని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప వెల్లడించారు. మిగిలిన 30 మందికి చికిత్స కొనసాగిస్తున్నామని వివరించారు.

గాంధీలో ఉన్న 18 మందిలో నలుగురు డయాలసిస్‌పై ఉన్నారని డాక్టర్లు తెలిపారు.

మిగిలిన 14 మంది పేషెంట్ల కండీషన్ స్టేబుల్‌గా ఉందని వివరించారు.

పేషెంట్లందరికీ మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు, డాక్టర్లకు మంత్రి సూచించారు.

పూర్తిగా కోలుకునే వరకూ హాస్పిటల్స్‌లోనే ఉంచాలని, ఆ తర్వాతే డిశ్చార్జ్ చేయాలని ఆదేశించారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా మహంకాళి అమ్మవారి దర్శనం



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు కుటుంబ సమేతంగా సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కరుణ, కటాక్షాలు ఎప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రులు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని ప్రశంసించారు.

అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం మరింతగా పెంపొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మహేష్ గౌడ్ గారు పునరుద్ఘాటించారు.




## రాజాసింగ్ రాజీనామా ఆమోదం



హైదరాబాద్, జూలై 11 గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది. ఈ మేరకు సమాచారాన్ని ఆయనకు పంపించింది. దీంతో రాజాసింగ్ ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు. ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు లేఖ ఇవ్వాలని ఇప్పటికి బీజేపీ పెద్దలు స్పష్టం చేశారు. రాజాసింగ్ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని భావించారు. అయితే తన అనుచరులను కొందరు బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ అసంతృప్తితో 2025 జూన్ 30న ఆయన బీజేపీ పార్టీ సభ్యత్వానికి మరియు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజాసింగ్ పార్టీలో సీనియార్టీని పట్టించుకోలేదని, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని గతంలో పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ నాయకత్వం, ముఖ్యంగా కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు.రాజాసింగ్ జూన్ 30, 2025న తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సమర్పించారు. ఈ లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపగా, జూలై 11, 2025న రాజాసింగ్ రాజీనామాను పార్టీ అధిష్ఠానం ఆమోదించింది రాజాసింగ్ 2014, 2018, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా 2022లో బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు, కానీ 2023 అక్టోబర్‌లో ఎన్నికలకు ముందు సస్పెన్షన్ ఎత్తివేశారు. రాజాసింగ్ గతంలో కూడా 2017, 2018, 2021లో వివిధ కారణాలతో రాజీనామా ప్రకటనలు చేసినప్పటికీ అప్పట్లో ఆయనను పార్టీ నేతలు బుజ్జగించారు. కానీ ఆ సారి రాజీనామా ఆమోదించి ఇక ఆయనను భరించలేమన్న సంకేతాలు పంపారు. రాజాసింగ్ రాజీనామా తెలంగాణ బీజేపీలో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఆయన క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర నాయకత్వం ఆగ్రహంగా ఉంది. మరో వైపు ఆయన ఏ పార్టీలోనూ చేరే అవకాశాలు లేవు. ఆయనను చేర్చుకునేందుకు అన్ని పార్టీలు సంశయిస్తాయి. గతంలో శివసేన తెలంగాణ శాఖ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఏ శివసేన బాధ్యతలు తీసుకుంటారో ఆయనకే క్లారిటీ ఉండదు. అందుకే ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. సొంత పార్టీ పెట్టుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

ప్రజాబలం

12 జూలై 2025 శనివారం

# విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి విననివారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీవలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912–13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అథర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు.

# రాంచందర్ కు పదవి..

# వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమంటున్న భట్టి

హైదరాబాద్, జూలై 11తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు. దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు. వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

## హైదరాబాద్ కాన్సూల్ జనరల్ – అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.





అమెరికా సంయుక్త రాష్ట్రాలకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రపంచం పూర్తిగా మారిపోయింది.

అమెరికా ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించింది.

ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతరం ఆవిష్కరణలను అందించడమనే రెండు అంశాల్లో అమెరికా ప్రపంచ దృక్కోణాన్ని మార్చింది.

ఓటమిని ఎప్పుడూ అంగీకరించని స్ఫూర్తి అమెరికాది. ఎల్లప్పుడూ బలమైన దేశంగా, అనేక అంశాల్లో ఒక సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపగలిగింది.

తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా స్ఫూర్తికి ఎంతో సారూప్యత ఉంది. స్నేహాన్ని కోరుకోవడం, బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత.

2008 లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైంది.

భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది.

అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహపూర్వకమైన బంధం ఎంతో బలమైంది.

అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోంది.

హైదరాబాద్ కాన్సూల్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లార్సన్ గారు రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో%ా% ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారు.

ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం పనిచేస్తున్నాయి.

ఎంతో మంది విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి ఇక్కడి నుంచి అమెరికా వెళుతున్నారు.

అమెరికా తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపరచడానికి మేం ప్రయత్నిస్తున్నాం.

తెలంగాణను 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా%ా% 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతకు కట్టుబడి మా ప్రభుత్వం పనిచేస్తోంది.

ఇందుకు మాకు అమెరికన్ల మద్దతు కావాలి.

జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా %–% భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది.

వ్యాపార, వాణిజ్య రంగాలు, పెట్టుబడులు, ప్రజాస్వామ్యాన్ని విస్తృతం చేయడం, ప్రపంచ శాంతిని నెలకొల్పడం వంటి లక్ష్యాలతో స్నేహపూర్వక బలమైన సంబంధాలు కలిగి ఉండాలని ఇరు దేశాలు కోరుకుంటున్నాయి.

ముఖ్యంగా సైనిక విన్యాసాలు, అంతరిక్ష పరిశోధనలో సహకారం%ా%. సాంకేతిక రంగంలో పెట్టుబడులకు సంబంధించిన వాణిజ్యంలో ఇరు దేశాలు రికార్డు నెలకొల్పాయి.

హైదరాబాద్‌లో మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికాలోని అత్యుత్తమైన వాటిని తెలంగాణకు తీసుకొస్తారని నేను ఆశిస్తున్నా.

ఈ వేడుకలకు థీమ్‌గా నిర్దేశించినట్టుగా చెప్పాలంటే.. "ఒక్కటిగా ఉంటే.. మరింత పటిష్టంగా.." ఎదగగలమని నేను విశ్వసిస్తున్నా.

# 14 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ

## హాజరు కానున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రివర్గ సహచరులు

**అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు**
**తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం**
**ఆహార భద్రతకు సోనియాగాంధీ పెద్ద పీట**
**రాష్ట్ర జనాభాలో 84% మందికి లబ్ది**
**తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మక నేపథ్యం**
**ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్**
**భారత ప్రభుత్వం చేసిన ప్రకటననే ఇందుకు నిదర్శనం**
**దశాబ్దాల ఎస్సి వర్గీకరణ అమలు జరిగింది కాంగ్రేస్ ప్రభుత్వ హయంలోనే**
**చట్టబద్దంగాబి.సి లకు 42% రిజర్వేషన్లు**
**యావత్ భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా కులగణన**
**ముఖ్యమంత్రి సభ సక్సేస్ కు సన్నద్ధం కండి**
**-కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రాష్ట్రంలో అర్హులైన నిరుపేద లందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయనున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఒక్కోక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందించనున్నట్లు ఆయన వెల్లడించారు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీని సూర్యపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి లో ఈ నెల 14 న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న విషయం విదితమే

ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లతో పాటు మంత్రివర్గ సహచరులు హాజరుకానున్న తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు.

అనంతరం జరుప తల పెట్టిన బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించడంతో పాటు తిరుమలగిరి కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో సహచర మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ తో రాష్ట్ర జనాభాలో 84% మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందన్నారు

తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ఓ చారిత్రాత్మక నేపద్యం అని అది తనకు జన్మనిచ్చిన తుంగతుర్తి నియోజకవర్గం నుండే ప్రారంభం కావడం మహదానందంగా ఉందన్నారు

అంతకు ముందు ఉగాది పర్వదినం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అయిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నుండి కావడం తనకు గొప్ప అనుభూతిని మిగిల్చిందన్నారు.

నిరుపేదలకు ఆహార భద్రత కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకే దక్కుతుందన్నారు

సోనియాగాంధీ చేసిన చట్టాన్ని రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు

అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు తో పాటు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోలు నాణ్యమైన సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడానికి మించిన సంతృప్తి ఏముంటుందని ఆయన ప్రశ్నించారు

నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని అందుకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడమే తగిన నిర్ణయమని ఆలోచించి అమలులోకి తెచ్చామన్నారు

ఆందుకు సరిపడా సన్న బియ్యం దిగుబడిని ప్రోత్సాహించేందుకు గాను వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని విదంగా సన్న బియ్యం పండించిన వారికి క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్ ఇచ్చి మరీ సన్న బియ్యం దిగుబడిని పెంపొందించామన్నారు

పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయక పోగా ఉన్న రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరికను కుడా చేపట్ట లేక పోయారన్నారు

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో అప్పటికే ఉన్న తెల్ల రేషన్ కార్డులలో వారి వారి కుటుంబ సభ్యులను చేర్చడంతో ఆ సంఖ్య ఇంచుమించు 3 కోట్ల 10 లక్షలకు చేరిందన్నారు

ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం యావత్ భారతదేశం లోనే సింహ బాగంలో నిలిచిందన్నారు.భారత ప్రభుత్వం చేసిన ప్రకటననే ఇందుకు నిదర్శనమన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానాకాలం,యాసంగి పంటలతో ముందెన్నడూ లేని రీతిలో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కావడం రికార్డ్ సృష్టించిందన్నారు.

అందుకు రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే దోహద పడ్డాయన్నారు

దశాబ్దాలుగా డిమాండ్ ఉన్న ఎస్సి వర్గీకరణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదటనే అమలులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సి వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి నియమించిన మంత్రివర్గ ఉప సంఘానికి తానే చైర్మన్ గా ఉండడం నాకు సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మీదటనే బలహీన వర్గాల నుండి వస్తున్న కులగణన డిమాండ్ కు పచ్చ జెండా ఊపి పారదర్శకంగా పూర్తి చేశామన్నారు

యావత్ భారత దేశంలోనే కులగణన చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణయో అని అది కుడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రమని ఆయన పేర్కొన్నారు.

ఎప్పుడో 1930 ప్రాంతంలో కులగణన నిర్వహించారని 100 ఏళ్ల మీదట మొట్ట మొదటిసారిగా తెలంగాణా రాష్ట్రంలో నిర్వహించామని ఆ ఘనత ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే నని ఆయన కొనియాడారు

అటువంటి కులగణన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి కుడా తాను చైర్మన్ గా వ్యహారించాడం తన రాజకీయ జీవితంలో ఓ మైలురాయిగా మిగిలి పోతుందన్నారు

బలహీన వర్గాలకు 42%రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఆర్డినెన్స్ ద్వారా అమలులోకి తీసుక రావడంతో పాటు రేపటి స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు పరుస్తామన్నారు

# పాదయాత్రలే తారక మంత్రమా

విజయవాడ, జూలై 11,వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందిని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో జూఖీఅఖ 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయడం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు..

కాకినాడ, జూలై 11,కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.. అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్దుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందార్భలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

## తూర్పు ఫ్యాన్ లో పదనిసలు

రాజమండ్రి, జూలై 11, మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది. రాజమండ్రి తరహాలోనే అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోనూ వైసీపీలో అంతర్యుద్ధం తారాస్థాయికి చేరుతోంది. ఇటీవల జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా వైసీపీ సీనియర్ నేత బోత్స సత్యనారాయణ కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలో మాజీ ఎంపీ చింతా అనురాధ ఫోటో వేయడంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిపై ఒక్కసారిగా ఫైర్ అయ్యారు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. ఆమెకు ఏ ప్రోటోకాల్ ఉందని ఫోటో వేశారని ప్రశ్నించారు. దీనికి ఆయన కూడా గట్టిగానే సమాధానం ఇచ్చారు. ఆమె మాజీ ఎంపీ గనుక వేశానని చెప్పారు. అయితే అక్కడున్న కొంతమంది సర్ధిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అంతుర్యుద్ధం ఆగలేదు.

ప్రస్తుతం మరింత ముదిరిందంటున్నారు.అమలాపురం పార్లమెంటు కన్వీనర్ బాధ్యతలు విశ్వరూప్‌కు అప్పగించింది అధిష్టానం. అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను ఆయన కుమారుడు శ్రీకాంత్‌కు అప్పగించింది. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన గనుక జరిగితే అమలాపురం అసెంబ్లీ సీటు జనరల్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. దీంతో వీరంతా అల్లవరం నియోజకవర్గానికి వెళ్లే పరిస్థితి ఉంటుంది.

మాజీ ఎంపీ స్వస్థలం అల్లవరం కావడంతో విశ్వరూప్ కుటుంబానికి అనురాధ పోటీ అవుతుందన్న ఉద్దేశ్యంతోనే విశ్వరూప్ ఇలా వ్యవహరిస్తున్నారా..? అనురాధ కూడా అల్లవరం నియోజకవర్గంపై కన్నేసిన క్రమంలోనే వీరిద్ధరి మధ్య అగాధం నెలకొందా..? అన్న అనుమానం కోనసీమ ప్రాంతంలో ఉంది. మొత్తం మీద అటు రాజమండ్రి, ఇటు అమలాపురంలో మాత్రం వైసీపీ ముఖ్యనేతల్లో మాటల మంటలు అంటుకుని తారాస్థాయికి చేరుకుంటున్నాయి.

## చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య

హైదరాబాద్ చాంద్రాయణ గుట్టపోలీస్ స్టేషన్ పరిధిలో హత్య జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. చాంద్రాయణ గుట్ట సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో గుర్తు తెలియని వ్యక్తిని చంపిననట్లు శుక్రవారం పోలీసులు గుర్తించారు. గొంతు పై చాకుతో కోసిన గుర్తులు ఉన్నాయి. సంఘటన స్థలానికి చేరుకొన్న చాంద్రాయణ గుట్ట ఇన్స్పెక్టర్ గోపి, క్లూస్ టీమ్.. డాగ్స్ టీమ్ లు రావలసి ఉన్నది. మృతుడు అజీజ్ అక్తర్ (26) డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. మృతుడిపై పలు కేసుల్లో నిందితుడా వున్నాడని పోలీసులు వెల్లడించారు.

## జిల్లాల ఫ్రీ బస్సులతో నష్టం రాదా..

ఒంగోలు, జూలై 11,ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు పదిహేనో తేదీ నుంచి అమలు కానుంది. గత ఎన్నికలకు ముందు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పిస్తామని కూటమి పార్టీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఉచిత బస్సుకు ముహూర్తం ఖరారయింది. అయితే ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితం చేయడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బస్సు సర్వీసుల్లో అమలు చేస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం కేవలం జిల్లాలకే పరిమితం చేయడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాదు. గత ప్రభుత్వం ఇరవై ఆరు జిల్లాలుగా చేసింది. పది ఉమ్మడి జిల్లాలను ఇరవై ఆరు జిల్లాలుగా మార్చింది. ప్రస్తుతం అవే జిల్లాలు కొనసాగుతున్నాయి. మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేయాలంటే ఉమ్మడి జిల్లాలోని తమ వాళ్లు ఉన్న ప్రాంతాలకు కూడా వెళ్లేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. జిల్లాలు కుదించడంతో విస్తీర్ణం కూడా తగ్గడంతో బస్సు ప్రయాణం చేసే వారి సంఖ్య కూడా తక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీకి కాని, ప్రభుత్వానికి కానీ పెద్దగా నష్టం ఉండదు. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని అద్దంకి బాపట్ల జిల్లాలో ఉంది. కానీ అద్దంకి ప్రజలు ఎక్కువగా ఒంగోలు వస్తుంటారు. కానీ ఒంగోలుకు అద్దంకికి చెందిన మహిళలు రావాలంటే ఉచిత ప్రయాణం కుదరదు. అంటే ప్రభుత్వానికి కూడా పెద్దగా భారం అని పించదు. బస్సుల్లో కూడా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మాదిరిగా రద్దీ ఉండదు. బస్సుల సంఖ్య పెద్దగా పెంచాల్సిన పని కూడా ఉండదు. ఎందుకంటే పని ఉంటేనే మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తారు. ఒకవేళ జిల్లా దాటి ప్రయాణించాలంటే ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఆటో కార్మికుల నుంచికూడా ప్రభుత్వానికి అసంతృప్తి పెద్దగా ఎదురు కాదు. ఎక్కువగా జిల్లాల్లో గ్రామాల మధ్య ఎక్కువగా షేరింగ్ ఆటోలు తిరుగుతుంటాయి. కానీ జిల్లాలో అయితే పరవాలేదు.

కానీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్టీసీ బస్సు అయినా ఒకటే..ఆటో అయినా ఒకటేనన్న ధోరణి ఆటోమేటిక్ గా కనపడుతుంది. మొత్తం మీద ఉచిత బస్సు పెద్దగా భారం లేకుండా ప్రయాణం సాగిస్తుందని అనుకోవాలి.

## మళ్లీ అమల్లోకి అంబేద్కర్ ఓవర్ సీస్ పథకం

నెల్లూరు, జూలై 11, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త తెలిపింది. 'అంబేద్కర్ విదేశీ విద్యా నిధి' పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రకటించారు. ఎన్నికల హామీ మేరకు, త్వరలోనే నియమాలు రూపొందించి, ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.364 కోట్లు ఖర్చు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది.. మరో పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కీలక ప్రకటన చేశారు. 'అంబేద్కర్ విదేశీ విద్య పథకం (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి)' పునరుద్ధరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, త్వరలోనే దీనికి సంబంధించిన నియమాలను రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ మేరకు మంత్రి స్వామి విదేశీ విద్యకు సంబంధించి సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత టీడీపీ ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రారంభించింది.. అప్పుడు 4,923 మంది విద్యార్థులకు రూ.364 కోట్లు ఖర్చు చేశారు. ఏ యూనివర్సిటీలో సీటు వచ్చినా ఈ పథకం వర్తించేది. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలులో మార్పులు చేశారు.. ఈ మేరకు ఖీ ర్యాంకింగ్స్‌లో 200లోపు ఉన్న యూనివర్సిటీల్లో సీటు పొందిన వారికే ఈ ఫథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2024 ఎన్నికల సమయంలో కూటమి మేనిఫెస్టోలో విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఉన్నట్లుగానే ఎక్కువమంది విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన కఠిన నిబంధనలను తొలగించి.. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అర్హత వచ్చేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించనున్నారు. ప్రతి ఏడాది జులై, నవంబర్ నెలల్లో దరఖాస్తులు స్వీకరించాలని భావిస్తున్నారు.ఈ విదేశీ విద్య పథకం కింద.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ, మైనారిటీలకు రూ.20 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.15 లక్షలు రూపాయలు చొప్పున అందించాలని భావిస్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అదనంగా నిర్వహణ ఖర్చుల కోసం మరో రూ.5 లక్షలు ఇవ్వాలని సూచించారు. పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులు చేసే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నారు. 2014 నుంచి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వం అంబేద్కర్, ఎన్టీఆర్ పేర్ల మీద ఈ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి ఉన్న అంబేద్కర్ పేరును తొలగించేసి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అంబేద్కర్ పేరుతోనే పథకాన్ని అమలు చేయాలని భావిస్తోంది. త్వరలోనే ఈ పథకంపై పూర్తిగా క్లారిటీ రానుంది.

## సెప్టెంబర్ 24 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూలై 11, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ నెలలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. సెప్టెంబర్ 28న గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా చూడాలని టీటీడీ ఏఈవో ఆదేశించారుతిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ నెలలో జరగనున్నాయి. సెప్టెంబర్ 24 నుంచి.అక్టోబర్ 2వ తేదీ వరకూ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. సెప్టెంబర్ 23వ తేదీ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం ఉంటుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాహన సేవలు నిర్వహిస్తారు. ఇక తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన గరుడ వాహన సేవను సెప్టెంబర్ 28వ తేదీ జరగనుంది. అక్టోబర్ ఒకటో తేదీ రథోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ రెండో తేదీ చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మరోవైపు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం.. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది. అలాగే , దివ్యాంగులు, వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేస్తారు.

బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఏఈవో అధికారులను ఆదేశించారు.

క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన చోట్లు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని.. తిరుమలలో ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే గరుడ వాహన సేవ సందర్భంగా తిరుమల కొండపైకి వాహనాల రాకపోకలపైనా చర్యలు చేపట్టాలని సూచించారు

## ఆ ఐదుగురిపై వేటు ఖాయమా...

విజయవాడ, జూలై 11,ఏపీ క్యాబినెట్లో మార్పులు తప్పవా? ఓ ఐదుగురు మంత్రుల ఉద్వాసన తప్పదా? వారిపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారా? వారి పనితీరు మారడం లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. నిన్న జరిగిన క్యాబినెట్ భేటీలో చంద్రబాబు మంత్రుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదే పదే పని తీరు మార్చుకోవాలని సూచించినా.. కొందరి తీరు మారకపోవడంపై ఆయన తీవ్ర అసహనంతో ఉన్నట్లు సమాచారం. రోజులు లెక్కబెట్టుకోవాలని.. మీ స్థానంలో కొత్త మంత్రులు వస్తారంటూ ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఓ ఐదుగురిపై తప్పకుండా వేటు వేస్తారని టాక్ ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. మిగతా 24 మంది మంత్రుల్లో.. జనసేన నుంచి ముగ్గురు.. బిజెపి నుంచి ఒకరు ఉన్నారు.. టిడిపి నుంచి 19 మంది మంత్రి పదవులు నిర్వర్తిస్తున్నారు. అయితే మెగా బ్రదర్ నాగబాబునుక్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా తేలింది. మరోవైపు మరో పదవిని బిజెపి కోరుతోంది. ఇంకోవైపు ఓ ముగ్గురు మంత్రుల పనితీరు బాగాలేదు. మరో ఇద్దరి తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ఐదుగురిని తొలగించి మంత్రి వర్గాన్ని విస్తరిస్తారని ప్రచారం నడుస్తోంది.ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి విషయంలో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. చంద్రబాబు అనుకున్న స్థాయిలో ఆయన పని చేయడం లేదని తెలుస్తోంది. ఇంకోవైపు గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి తీరుపై కూడా అనేక రకాల వివాదాలు ఉన్నాయి. ఆయనను సైతం మారుస్తారని టాక్ ప్రారంభం అయ్యింది. రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి వ్యవహార శైలి కూడా బాగాలేదని చంద్రబాబుకు ఫీడ్బ్యాక్ వచ్చింది. ఆయనను సైతం మార్చేస్తారని తెలుస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరిన ఓ నేత మంత్రి పదవి దక్కించుకున్నారు. టిడిపి శ్రేణులను ఆయన పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. సో ఓ ఐదుగురు మంత్రులకు పదవి గండం పొంచి ఉందన్నమాట.

ఏపీలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. అప్పుడే మంత్రివర్గ విస్తరణ చేపడతారా? మంత్రులను తొలగిస్తారా? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. చాలామంది సీనియర్లు మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. తమకు మంత్రి పదవి లభిస్తుందని ఆశతో ఉన్నారు. అయితే సామాజిక సమీకరణలతో పాటు రాజకీయ కోణంలో ఆలోచించి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. ఓ పదిమంది వరకు సీనియర్లు మంత్రి పదవులు ఆశిస్తున్నారు. అనవసరంగా ఇప్పుడు తేనె తుట్టను కదిలించి ఇబ్బందులు తెచ్చుకోవడం ఏమిటన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. మరి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# తిరుమల ప్రసాదంలో సిక్కోలు జీడిపప్పు

శ్రీకాకుళం, జూలై 11,శ్రీకాకుళం జిల్లా పలాస జీడిపప్పుకు మరోసారి ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు సాధించింది. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ ( ఓటిఓపి ) పథకంలో భాగంగా ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఇప్పటికే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో పలాస జీడిపప్పును వినియోగిస్తున్నారు. శుచి, శుభ్రతకు పెట్టింది పేరు. ఆపై ఎంతో రుచిగా ఉంటుంది ఇక్కడ జీడిపప్పు.

అంతర్జాతీయంగా కూడా ఎగుమతి అవుతోంది. జాతీయస్థాయిలో ఇక్కడ జీడిపప్పుకు గిరాకీ. ఈ ఏడాది ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపికయింది పలాస జీడిపప్పు. దీంతో మరోసారి శ్రీకాకుళం జిల్లా జాతీయస్థాయిలో చర్చకు వచ్చింది.పలాస జీడిపప్పునకు దశాబ్దాల చరిత్ర. ఉద్దానం ప్రాంతంలో ప్రధానంగా పండే పంట జీడి. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో విస్తారంగా పండుతుంది జీడి. దాదాపు 24 వేల హెక్టార్లలో జీడి పంట సాగు చేస్తున్నారు. స్థిరమైన ఆదాయం ఈ పంట సొంతం. తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ లాభాలు సాధిస్తుంది జీడి. జీడి పంట సాగు, జీడి పరిశ్రమల నిర్వహణ ద్వారా దాదాపు 2 లక్షలకు పైగా కుటుంబాలు ఉపాధి పొందుతుంటాయి. అయితే దేశంలో మిగతా ప్రాంతాల కంటే పలాస జీడిపప్పులో నాణ్యత అధికం. అందుకే ఇక్కడి జీడిపప్పు వైపు మొగ్గుచూపింది తిరుమల తిరుపతి దేవస్థానం. ప్రసాదం తయారీలో ఇక్కడి జీడిపప్పును వినియోగిస్తోంది.

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ ' లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇక్కడి జీడిపప్పును ఎంపిక చేసింది. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్ర బృందం ఉద్దానం ప్రాంతంలో జీడి పంటను పరిశీలించింది. పరిశ్రమల వద్ద జీడిపప్పు నాణ్యతను గుర్తించింది. ఇక్కడి పంట విశిష్టతను గుర్తించింది. కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రత్యేక బృందం నివేదికను సమర్పించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఇక్కడి జీడిపప్పును జాతీయ ఉత్తమ అవార్డును కట్టబెట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తో పాటు ఉద్యానవన శాఖ అధికారి ఈ ఉత్తమ అవార్డును స్వీకరించనున్నారు. విపత్తులతో పంటకు నష్టం ఉద్దానంలోజీడి సాగు దశాబ్దాలుగా వస్తోంది. ఇది పూర్తిగా వాణిజ్య పంట. స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పంట. కానీ ఏటా వస్తున్న విపత్తులు జీడి పంటకు అపార నష్టానికి గురిచేస్తున్నాయి. సాధారణంగా వర్షాకాలంలో వచ్చే అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు, తుఫాన్లు బంగాళాఖాతం నుంచి ప్రారంభం అవుతుంటాయి.

2018లో వచ్చిన తితలి తుఫాన్ జీడిపంటకు అపార నష్టానికి గురిచేసింది. పూర్తిగా పంటను నాశనం చేసింది. దీంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మళ్లీ కొత్తగా రైతులు జీడి మొక్కలను నాటుకున్నారు. ఇప్పుడిప్పుడే జీడి పంట ఉత్పత్తి పెరుగుతోంది. ఈ దశలో టీటీడీ ఇక్కడి పప్పును గుర్తించింది. మరోవైపు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు రావడంతో.. దేశవ్యాప్తంగా పలాస జీడిపప్పు పేరు మార్మోగుతోంది. దీంతో దీనికి ఖండాంతర ఖ్యాతి దక్కుతుందని.. జీడీకి ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆశిస్తున్నారు.

# పుల్వామా దాడికి... ఈ కామర్స్ ఊతం

ముంబై, జూలై 11,ఆన్‌లైన్ షాపింగ్ మన జీవితంలో ఒక భాగమయ్యింది. ప్రతి రోజు ఆన్‌లైన్‌లో ఏదో ఒకటి బుక్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పుడు కూరగాయలు, పాలు, పండ్లు వంటి వాటిని కూడా హోం డెలివరీ చేస్తుండటంతో.. వాటిని కూడా ఆన్‌లైన్‌లోనే బుక్ చేస్తున్నారు. అయితే సామాన్యులతో పాటుగా నేరస్తులు, ఉగ్రవాదులు సైతం ఆన్‌లైన్ డెలివరీ యాప్స్‌ని విరివిగా వాడుకుంటున్నట్లు తెలుస్తుంది. తాజాగా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది.ఉగ్రవాదులు పేలుడు పదార్థాల కోసం ఈ-కామర్స్ వేదికలను వాడుతున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. 2019 పుల్వామా దాడిలో పేలుడు పదార్థాలు కొనడానికి, 2022 గోరఖ్‌నాథ్ ఆలయ దాడిలో నిధుల కోసం డిజిటల్ మార్గాలను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ పేర్కొంది. ఉగ్రవాదులు టెక్నాలజీని వాడుకుని డబ్బు సంపాదిస్తున్నారని, దాడి చేయడానికి కావలసిన వస్తువులు కొంటున్నారని ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరించింది.ఉగ్రవాదులు డబ్బును ఒక చోటు నుంచి ఇంకో చోటుకు పంపడానికి, దాడికి కావలసిన వస్తువులు కొనడానికి ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లను వాడుతున్నారన్న విషయాన్ని మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్‌ను పర్యవేక్షించే సంస్థ అయిన ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఉగ్రవాద సంస్థలు డిజిటల్ టూల్స్ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాయని, వాటిని వాడుకుని దాడి చేయడానికి కావాల్సిన వస్తువులను సమకూర్చుకుంటున్నాయని ఎఫ్ఏటీఎఫ్ వెల్లడించింది.2019లో పుల్వామాలో జరిగిన దాడి కోసం ఉగ్రవాదులు అమెజాన్ నుండి పేలుడు పదార్థాలు తెప్పించుకున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది చనిపోయారు. జైష్-ఎ-మొహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడి చేసింది. అధికారులు వెల్లడించిన దాని ప్రకారం.. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఈ దాడిలో ముఖ్య పాత్ర పోషించాయి.2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై దాడి జరిగింది. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి పేపాల్ ద్వారా రూ. 6.7 లక్షలు విదేశాలకు పంపాడు. అంతేకాకుండా, అతను తన వివరాలు ఎవరికీ తెలియకుండా ఉండటానికి వీపీఎన్ సేవలను ఉపయోగించాడు. ఎఫ్ఏటీఎఫ్ ఈ విషయాలను తన రిపోర్టులో తెలిపింది. 2019 పుల్వామా దాడిలో ఈ-కామర్స్ సాయంతో పేలుడు పదార్థాలను సేకరించారని, 2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై జరిగిన దాడి ఘటనలో ఐఎస్ఎస్ నిధులు సమకూర్చడానికి 'పేపాల్', వీపీఎన్‌లను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇలాంటి చర్యలని అరికట్టడం కోసం ఈ కామర్స్ సంస్థలపై దృష్టి సారించాలని కేంద్రానికి ఎఫ్ఏటీఎఫ్ సూచించింది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ

హైదరాబాద్, జూలై 11, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపింది, దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక పూర్తి చేసింది. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది. 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ, 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు, అలాగే మండల పరిషత్‌లలో ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ నిర్ణయంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా.. ఈ పెంపు బీసీల ఆశయాలకు అనుగుణంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ జారీకి నిర్ణయించడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ ఆర్డినెన్స్ ఆధారంగా పంచాయతీరాజ్ శాఖ త్వరలో రిజర్వేషన్లపై ఉత్తర్వులు జారీ చేయనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, పోలింగ్ కేంద్రాలను కూడా ఎంపిక చేసింది.ప్రతి మండలంలో అయిదేసి ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన ప్రక్రియ గురువారంతో ముగిసింది. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ స్థానాలు), 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ముందుగా నిర్వహించి.. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్నికల ప్రక్రియను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు, ఈ ఎన్నికలు స్థానిక స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత సమతుల్యం చేయనున్నాయి.పంచాయతీ ఎన్నికల అంశంపై హైకోర్టు నెలాఖరులోపు రిజర్వేషన్స్ ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటినీ చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదం చేసుకుంది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది. బీసీల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణిస్తారు.

బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది ప్రభుత్వం.

## టీచర్లకు రేవంత్ ఫేస్ చెక్...

కరీంనగర్, జూలై 11, ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ఆడుతూ పాడుతూ చేస్తారు.. సక్రమంగా విధులు నిర్వహించను అన్న అపవాదు ఉంది. ఇక ప్రభుత్వ ఉపాధ్యాయులు అయితే బోధనకన్నా.. తమ వ్యక్తిగత పనులకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతంప దృష్టిపెట్టిన తెలంగాణ సీఎం సంస్కరణలు మొదలు పెట్టారు. టీచర్లతోనే ప్రక్షాళన షురూ చేశారు.తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల హాజరును ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా ట్రాక్ చేయాలనే ప్రతిపాదనను క్యాబినెట్ ముందు ఉంచింది. పెద్దపల్లి జిల్లాలో ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించే అవకాశం ఉంది. దీంతో టీచర్లు 'స్కూల్‌కు సమయానికి రాకపోతే ఫేస్ స్కాన్ చెబుతుంది!'పెద్దపల్లి జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం సత్ఫలితాలనిచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. టీచర్లు సమయపాలన పాటించడం, బోధనలో క్రమశిక్షణ పెరగడం వంటి ప్రయోజనాలు కనిపించాయి. 'ఇప్పుడు టీచర్లు స్కూల్‌కి లేట్ కాకుండా, ఫేస్ స్కానర్ ఏర్పాటు చేశారు. టీచర్లు కూడా సమయానికి వచ్చేలా చేయాలని రేవంత్ సర్కార్ ఫేషియల్ రికగ్నిషన్ ఆలోచన చేస్తోంది. ఈ విధానంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందని విద్యాశాఖ ఆశిస్తోంది. టీచర్లు క్రమం తప్పకుండా హాజరవుతూ, నాణ్యమైన బోధన అందిస్తే, ప్రభుత్వ బడులు ప్రైవేట్ స్కూళ్లకు పోటీగా నిలుస్తాయి.ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయడానికి ఖర్చు, సాంకేతిక సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం, టీచర్ల నుంచి వ్యతిరేకత వంటి సవాళ్లు ఉన్నాయి. 'స్కూల్‌లో టీచర్ ఫేస్ స్కాన్ చేస్తే, విద్యార్థుల ఫ్యూచర్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతుందా?' అని తల్లిదండ్రులు భావిస్తున్నారు. టీచర్ల గోప్యత, డేటా సెక్యూరిటీపై కూడా ఆందోళనలు ఉన్నాయి. ఈ సవాళ్లను అధిగమించకపోతే ఈ టెక్ ప్రయోగం ఫ్లాప్ సినిమాగా మారే ప్రమాదం ఉంది.

# మహారాష్ట్రలో భారీగా కేన్సర్ కేసులు

## 3 లక్షల మందిలో 15 వేల మంది

ముంబై, జూలై 11, (న్యూస్ పల్స్) మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కలకలం రేపుతున్నాయి. 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్‌లో ఈ విషయం వెల్లడైంది. దాదాపు మూడు లక్షల మందికి సర్వే చేయగా, 14 వేల మందికి పైగా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, హింగోలిలో ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు ఆలోచన లేదని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధిక కేన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది.

మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'సంజీవని అభియాన్' పథకం ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ అసెంబ్లీలో ప్రకటించారు. మార్చి 8 నుంచి 2,92,996 మందికి సర్వే చేయగా, 14,542 మందిలో కేన్సర్ వంటి లక్షణాలు కనిపించాయి. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం ముగ్గురికి గర్భాశయ కేన్సర్, ఒకరికి రొమ్ము కేన్సర్, ఎనిమిది మందికి నోటి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కేన్సర్ నివారణకు ప్రత్యేక ఆసుపత్రి లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలోనూ ఒకే ఏడాదిలో 200 మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు.హింగోలి జిల్లాలో కేన్సర్ కేసులను గుర్తించడానికి అధికారులు సంజీవని పథకం ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. 7000 మందిలో సర్వైకల్, 3,500 మందిలో బ్రెస్ట్, 2000 మందిలో నోటి కేన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 8 నుంచి మొత్తం 2,92,996 మంది మహిళలకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మహిళలకు కేన్సర్ లక్షణాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. వారి సమాధానాల ఆధారంగా 14,542 మంది మహిళల్లో కేన్సర్ తరహా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు.అయితే, హింగోలిలో మహిళల కోసం ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. కానీ, వ్యాధి నిర్ధారణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ ఆసుపత్రుల్లో కేన్సర్‌కు చికిత్స అందిస్తామని మంత్రి చెప్పారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'కేన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి వేగంగా వ్యాప్తిచెందుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది., దేశంలోనే అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదవుతున్న ఐదు రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (2,10,958) నిలిచింది. దీని తర్వాత మహారాష్ట్ర (1,21,717), పశ్చిమ్ బెంగాల్ (1,13,581), బిహార్ (1,09,274) తమిళనాడు (93,536) రాష్ట్రాలు ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి..

# అతి మంచితనమే మా చేతకానితనంగా మారింది

## దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి

ఏలూరు రాజకీయంగా అబ్బయ్య చౌదరి అనే వ్యక్తిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. అబ్బయ్య చౌదరిని ఇబ్బంది పెడితే దెందులూరులో రాజకీయ పెత్తనం చేయవచ్చని చూస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరీ అన్నారు. దెందులూరు లో అబ్బయ్య చౌదరిని తప్పించే ప్రయత్నం జరుగుతుంది. అబ్బయ్య చౌదరి ఇంటికి వెళ్ళండి ముట్టడించండి వంటవార్పు చేయండి అని చింతమనేని పిలుపు ఇచ్చాడు. అబ్బయ్య చౌదరిని బెదిరించి హతమార్చాలని చూస్తున్నారు. రాజకీయాల్లో వచ్చింది మంచి చేయడానికి. కుటుంబాన్ని వదిలిపెట్టి మంచి ఉద్యోగాన్ని వదిలిపెట్టి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.

ఐదు సంవత్సరాలు శాసనసభ్యుడిగా చేసే అవకాశం కల్పించారు . సంక్షేమం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని ప్రజల దీవెనతో కార్యకర్తల దీవెనతో అనేక కార్యక్రమాలు చేశాను. రాజకీయాల్లోకి డబ్బు సంపాదించాలని రాలేదు.. ఏ ఒక్కరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకొనే ఆలోచన మాకు లేదు. మమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలకు అండగా ప్రజలకు సేవ చేయాలని రాజకీయాలలోకి వచ్చాం. అతి మంచితనమే మా చేతకానితనంగా మారిందిని అన్నారు.

టిడిపి వారికి సైతం మంచే చేసాము. కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయాం వారిని ఆర్థికంగా. నిలబట్ట లేకపోయాం. ఈరోజు రాజకీయాలు చూస్తుంటే బాధ వేస్తుంది. కోట్ల రూపాయల వ్యాపారాలు వదిలి రాజకీయాల్లోకి వచ్చాము. నేను రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు మా కుమారుడు వయసు సంవత్సరం. కుటుంబంతో సమయం కేటాయించకుండా పాదయాత్రని గడపగడపని నిత్యం ప్రజల్లోనే ఉన్నామం. నియోజకవర్గంలో 20 సంవత్సరాల తర్వాత అయినా అబ్బయ్య చౌదరి చేసిన మంచి ఏ మూలకు వెళ్లిన కనబడుతుంది. అబ్బయ్య చౌదరిని తప్పించాలని... వేదనకు గురిచేయాలని చూస్తున్నారు. మా ఇంటి పై రాళ్లు వేసి వంట వార్పులు పెట్టి... ఇబ్బందులు పెట్టారు. దెందులూరులో చెరువుల ఆక్రమిస్తున్నారు పొలాలు ఆక్రమిస్తున్నారు. రౌడీ షీటర్లను చెంచా గాళ్లను పంపించి తోటల్లోకి పంపి భయపెట్టాలని చూసారు. కొఠారి కుటుంబాన్ని అబ్బయ్య చౌదరిని రాజకీయాల్లో తప్పించాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. 144 సెక్షన్ ఉన్నా కూడా... పోలీసులు ఆపుతున్నా మా కార్యకర్తలు.. మా ఇంటికి వచ్చి అండగా నిలిచారు. కొల్లేరు గ్రామల్లో దెందులూరు నియోజకవర్గం లోఏ ఒక్క వ్యక్తి దగ్గరైన అబ్బయ్య చౌదరి ఒక రూపాయి తీసుకాలేదు. ఏ ఒక్క కొల్లేరు గ్రామానికి గాని దెందులూరు నియోజకవర్గం ఎవరికి బాకీ లేను. ఏ కొల్లేరు వాసుకి హాని చేయలేదు వారికి మంచే చేశాను . పత్తి కోళ్ల లంకలో ఎంతోమంది మీద రౌడీషీట్లు ఉన్నాయి. గ్రామాలు వదిలి పారిపోయారు.. వారిని తీసుకువచ్చి సామరసంగా ప్రశాంత వాతావరణ సృష్టించామని అన్నారు.

కొల్లేరు వాసులకు నేను బాకీ ఉన్నానని నిరూపిస్తే రాజకీయాలనుండి తప్పకుంటా....? కొల్లేరు ప్రాంతంలో వికృత రాజకీయ క్రీడ జరుగుతుంది..చింతమనేని ప్రభాకర్ కి అబ్బయ్య చౌదరికి జరుగుతున్న గొడవ ఇది. మా ఇంటికి ప్రభాకర్ అనేక సందర్భాల్లో వచ్చినవి , ఉన్నాయి. పిన్ని బాబాయ్ అంటూ మా అమ్మ నాన్న ను పిలిచేవాడు. మా నాన్నఒక హార్ట్ పేషెంట్ గాఇంట్లో ఉంటే... ఇళ్లపై రాళ్లు వేయించారు. కొల్లేరు వాసులను బెదిరించి మాపై ఉసి గెలుపుతున్నారు. కోటదిబ్బ వద్ద నిరసన తెలుపుతున్న ప్రతి ఒక్క అక్కని అడుగుతున్న మీకు గాని మీ గ్రామానికి గాని అబ్బయ్య చౌదరి బాకీ ఉన్నాడా....? దెందులూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిజనిర్ధారణ కమిటీ వేస్తున్నాము . మీరు కూడా ఒక కమిటీ వేయండి. అబ్బయ్య చౌదరి ఒక రూపాయి బాకీ ఉన్నాడో లేదోఈ నిజ నీర్ధారణ కమిటీ ముందు తెల్చండి. లేదు ధర్నాలే చేస్తాము అబ్బయ్య చౌదరిని హత మారుస్తామంటే.. చేస్తే చేసుకోండని అన్నారు.

మా నాయకులను ఇబ్బంది పెడుతున్నారు చెరువుల ఆక్రమించారు మా పొలాలను ఆపారు. మా టైం వచ్చినప్పుడు చెబుతున్నాం ఎవరిని వదిలిపెట్టం. ఇప్పుడు మైకులు పట్టుకుని నాపై విమర్శలు చేస్తున్నవారు మా పార్టీ కార్యాలయాలకు వచ్చి మా పార్టీ కండవాలేసుకుని మాకు న్యాయం చేయండి అన్నవారే. అబ్బయ్య చౌదరి కొల్లేరు గ్రామాల్లో ఏ ఒక్క వ్యక్తికి ఏ ఒక్క గ్రామానికి బాకీ లేదు. అబ్బయ్య చౌదరి ఏ తప్పు చేయలేదు... నిజనిద్ధారణ కమిటీలో.. నిరూపించండి ఏ ఒక్క వ్యక్తి వద్దనైనా రూపాయి తీసుకున్నానని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా నని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్పీ కూడా ఈ కమిటీలో భాగస్వాములు నిజాలు నిగ్గు తేల్చాలని కోరుకుంటున్నామని అన్నారు.

# ఆరోపణల ఆధారాలు చూపాలి

## లేకపోతే దాడులు తప్పవు

కాకినాడ జక్కంపూడి కుటుంబంపై జనసేన పార్టీకి చెందిన నేతలు వివిధ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ఆధారంతో చూపాలని లేని పక్షంలో తాము కూడా ఎదురుదాడి చేస్తామని వైసీపీ యువజన విభాగం ప్రాంతీయ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ హెచ్చరించారు..గురువారం సాయంత్రం కాకినాడలో గణేష్ బంధువుల స్వగృహంలో మీడియా నిర్వహించారు. తమ కుటుంబం గురించి జనసేన పార్టీ నేతలు బెట్టింగ్ మాఫియా, భూకబ్జాలు పేకాట క్లబ్బులు నిర్వహిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిలో ఆధారాలు చూపాలని తెలిపారు..ఓడిపోయిన గెలిచిన నిరంతరం ప్రజల్లోనే ఉంటామని తమ కుటుంబమే ఆ నియోజకవర్గాల్లో పాలన చేస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. కూటమిగా వారు గెలిచారు తప్ప వారు బలం ఏమాత్రం లేదని కూటమి ఎప్పుడు బద్దలు అవుతుందో తెలియని అయోమయ స్థితిలో ఆ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారని విమర్శించారు...

# ఇంజనీరింగ్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

నందిగామ శనివారం సాయంత్రం లోపు ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే.జులై 12 అర్ధరాత్రి నుంచి పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె బాట పడతమాని సిఐటీయే నేతలు హెచ్చరించారు.?మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని. 6వ రోజు నందిగామ పట్టణం పురవీధుల్లో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది .

ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ??ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలి. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ??ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు బచ్చలకూరి లాజర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి దసవరపు సైదా,పరిమి రవి, శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్, కండెల శ్రీను, దాసు,బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు..

# ఆగని ఒవైసీ కాలేజీల రచ్చ

## ఇదేం లాజిక్ అంటున్నకమలం నేతలు

హైదరాబాద్, జూలై 11 ఆక్రమణలు లేని.. చెరువులు, నాలాలు కబ్జాకు గురికాని నగరంగా హైదరాబాద్ ను రూపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. హైడ్రా వ్యవస్థకు ఒక పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేకమైన వాహనాలు.. సిబ్బందిని కూడా నియమించారు. ఒకరకంగా హైడ్రా అనే వ్యవస్థ హైదరాబాదులో కీలకంగా పనిచేస్తోంది. ఇప్పటికే అనేక ఆక్రమణలను నేలమట్టం చేసింది. ఇప్పటికే అక్రమ కట్టడాలను పడగొడుతూనే ఉంది. హైడ్రా చేస్తున్న పని వల్ల సమాజం నుంచి సానుకూల స్పందన వస్తోంది. ముఖ్యంగా సంవత్సరాల తరబడి ఆక్రమణలతో విసిగిపోయిన ప్రజలు హైడ్రా రాకతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా అక్రమ కట్టడాలను పడగొట్టడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. హైడ్రా వల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం సర్వనాశనం అవుతుందని మండిపడుతున్నారు.హైడ్రా కూలగొడుతున్న భవనాలు పేదలవేనని.. మధ్యతరగతి వారివి మాత్రమేనని.. పెద్దల జోలికి హైడ్రా వెళ్లడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆమధ్య అమీన్పూర్ ప్రాంతంలో హైడ్రా కొన్ని భవనాలను పడగొట్టింది. ఈ సమయంలో చెరువులను ఆక్రమిస్తే.. అడ్డగోలుగా భవనాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధిపతి రంగనాథ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఎంఐఎం అధినేత కాలేజీ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ విషయాన్ని కాషాయ పార్టీ నాయకులు ప్రస్తావించారు. హైడ్రా అధిపతికి దమ్ముంటే పాతబస్తీలోని సూరం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీని పడగొట్టాలని సవాల్ విసిరారు. అయితే దీనిపై హైడ్రా అధిపతి రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కొన్ని కీలక విషయాలను వెల్లడించారు.ఫాతిమా కాలేజీని ఓవైసీ నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు. అందువల్లే ఈ కాలేజీని కూల కొట్టకుండా ఉంటున్నామని హైడ్రా అధిపతి స్పష్టం చేశారు. ఎంఐఎం అధినేత తన కాలేజీని చెరువు లోతట్టు ప్రాంతంలో నిర్మించినప్పటికీ.. పేద ముస్లిం పిల్లల కోసం కేజీ నుంచి పీజీ వరకు ఈ కాలేజీ నడిపిస్తున్నారని హైడ్రా అధిపతి స్పష్టం చేశారు. పైగా ఈ కాలేజీలో ఎటువంటి ఫీజులు వసూలు చేయడం లేదని.. పదివేల మందికి పైగా ఇక్కడ చదువుకుంటున్నారని తెలంగాణ పేర్కొన్నారు. వెనుకబాటు తనం నుంచి ముస్లిం మహిళలకు ఓవైసీ కాలేజీ విముక్తి కల్పిస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు. కాలేజీ కావడం వల్లే దీనిపై చర్య తీసుకోవడానికి ఆలోచిస్తున్నామని రంగనాథ్ పేర్కొన్నారు.మరోవైపు మజ్లీస్ నేతల నుంచి 1000 కోట్ల వరకు ఆస్తులను రికవరీ చేశామని పేర్కొన్నారు. 25 ఎకరాల సరస్సును ప్లాటుగా మార్చిన ఓవైసీ కుటుంబానికి చెందిన సన్నిహితుడి కట్టడాలను పడగొట్టామని రంగనాథ్ పేర్కొన్నారు. రంగనాథ్ చేసిన వ్యాఖ్యల పట్ల భిన్న స్పందనలు వినిపిస్తున్నాయి. ఫాతిమా కాలేజ్ విషయంలో ఉదారత చూపిన మీరు.. మిగతా పేదల విషయంలో ఎందుకు చూపించలేకపోయారని గులాబీ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఓవైసీ కాలేజీ మీద చూపించిన ప్రేమ రాళ్లు వేయించేలా చేస్తుందని హెచ్చరిస్తున్నారు..రంగనాథ్ చేసిన వ్యాఖ్యల పట్ల బీజేపీ నాయకులు కూడా మండిపడుతున్నారు. చెరువులో కాలేజీ కట్టి.. విద్యార్థులకు ఉచితంగా చదువు చెబుతున్నామంటే ఎలా? రేపటి నాడు చాలామంది ఇలాగే చెరువులో కట్టడాలు కట్టి.. ఉచితంగా చదువు చెబుతున్నామంటే ఒప్పుకుంటారా? దానికి హైడ్రా అధిపతి సమ్మతం తెలుపుతారా అంటూ బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఫాతిమా కాలేజీ మీద హైడ్రా అధిపతి క్లారిటీ ఇచ్చిన నేపథ్యంలో.. విమర్శలే అధికంగా వస్తున్నాయి. మరి దీనిపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

# స్టూడెంట్స్ కు ఆర్యజనని ఆఫర్

హైదరాబాద్, జూలై 11, దువుకున్న యువతకు నిజంగా ఇది గుడ్‌న్యూస్. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సంస్థ 'ఆర్యజనని', యువత కోసం 'నాలెడ్జ్ ఈజ్ స్ట్రెన్త్' పేరుతో ఒక జాతీయ స్థాయి ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ టెస్ట్‌ను నిర్వహిస్తోంది. ఇది యువతకు తమ విజ్ఞానాన్ని పరీక్షించుకోవడానికి, ఆర్థికంగా లబ్ధి పొందడానికి ఒక గొప్ప అవకాశం. ఈ టెస్టులో పాసైన వారికి రూ. 50 వేల వరకు నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న అభ్యర్థులకు ఈ మొత్తం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

పరీక్ష వివరాలు:

18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు ఈ పరీక్షకు అర్హులు.

మొదటి 150 స్థానాల్లో నిలిచిన వారికి రూ. 10,000 నుంచి రూ. 50,000 వరకు నగదు ప్రోత్సాహకం అందించబడుతుంది.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఇది పూర్తిగా ఉచితం.

పరీక్ష విధానం:

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది.

ఆగస్టు 3న సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు పరీక్ష ఉంటుంది.

ఈ జూలై 20న మాక్ టెస్ట్ నిర్వహించబడుతుంది.

ఇది అభ్యర్థులకు పరీక్షా విధానంపై అవగాహన కల్పిస్తుంది.

మొత్తం 100 ప్రశ్నలు అడుగుతారు.

ఈ పరీక్షలో నెగిటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి నాలుగు తప్పు సమాధానాలకు ఒక మార్కు తొలగించబడుతుంది.

ప్రశ్నలు ప్రధానంగా స్వామి వివేకానంద బోధనల నుంచి ఉంటాయి. అభ్యర్థుల సౌలభ్యం కోసం ఈ-బుక్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.రిజిస్ట్రేషన్, ఈ-బుక్ డౌన్‌లోడ్ ఇతర సమాచారం కోసం జీజీతీఎజీతీజీనిజీనితిఇనీనిబివబబి.నీతీణ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. అలాగే, 89778 63881 వాట్సాప్ నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.కాగా, హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం శ్రీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద బోధనల స్ఫూర్తితో అనేక ఆధ్యాత్మిక, విద్యా, ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 'శివ జ్ఞానే జీవ సేవ - మానవ సేవయే మాధవ సేవ' అనే సూత్రాన్ని ఆచరణలో పెడుతూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. విద్యా, మానవ అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, ధ్యాత్మిక కార్యక్రమాలు ఈ మఠం ద్వారా నిర్వహిస్తున్నారు.

## ఊపందుకున్న రియల్ ఎస్టేట్.. అంచనాలను మించిన ధరలు..

### చదరపు గజం రూ.13 వేలు

నల్గొండ, జూలై 11, నల్గొండలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్లాట్ల వేలం ఊహించని రీతిలో జరిగింది. దేవరకొండ రహదారిలోని హెచ్ఐజీ, ఎంఐజీ ప్లాట్లకు భారీ డిమాండ్ వచ్చింది. 27 ప్లాట్లకు వేలం వేయగా 21 అమ్ముడుపోయాయి. దీని ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.8.97 కోట్ల ఆదాయం వచ్చింది. చదరపు గజానికి రూ.28,500 వరకు ధర పలికింది. నల్గొండలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతోందని ఈ వేలం ద్వారా తెలుస్తోంది.నల్గొండ - దేవరకొండ రహదారిపై ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ఐజీ మరియు ఎంఐజీ ప్లాట్లు మంగళవారం జరిగిన వేలం పాటలో ఊహించని రీతిలో హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మొత్తం 27 ప్లాట్లకు నోటిఫికేషన్ జారీ చేయగా.. వాటిలో 21 ప్లాట్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు ఏకంగా రూ.8.97 కోట్లు ఆదాయం సమకూరింది. వేలంలో ప్రతి ప్లాటు దాని కనీస ధర కంటే అధిక ధరకే విక్రయించడం విశేషం. ఇది నల్గొండలో రియల్ ఎస్టేట్ రంగానికి పెరుగుతున్న డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది.హెచ్ఐజీ ప్లాట్లకు చదరపు గజానికి రూ.15,000, ఎంఐజీ ప్లాట్లకు రూ.13,000 కనీస ధరగా నిర్దేశించినప్పటికీ.. కొన్ని ప్లాట్లు దాదాపు రెట్టింపు ధరలకు అమ్ముడయ్యాయి. హెచ్ఐజీ విభాగంలో అత్యధికంగా చదరపు గజానికి రూ.28,500 పలకగా, మరో రెండు హెచ్ఐజీ ప్లాట్లు రూ.25,500, రూ.24,000 ధరలకు విక్రయమయ్యాయి. ఎంఐజీ విభాగంలో 220 చదరపు గజాల ఒక ప్లాటు ఏకంగా రూ.23,500 ధరకు అమ్ముడుపోయింది. మొత్తం 4660 చదరపు గజాల విస్తీర్ణంలో జరిగిన ఈ విక్రయాల్లో సగటున చదరపు గజానికి రూ.19,069 ధర పలికింది.తెలంగాణలో నల్గొండతో పాటు పలు ఇతర ప్రాంతాల్లోనూ తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీలు సాధారణంగా నగరాలు, పట్టణాల శివారు ప్రాంతాల్లో, లేదా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడతాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి.. కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, చందానగర్, మియాపూర్, కేపీహెచ్‌బీ కాలనీ వంటి ప్రాంతాల్లో అనేక హౌసింగ్ బోర్డు కాలనీలు విస్తరించి ఉన్నాయి. ఇవి దశాబ్దాలుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి కీలక కేంద్రాలుగా నిలిచాయి. రంగారెడ్డి జిల్లాలో.. శంషాబాద్, కోకాపేట, కొంపల్లి, గండిపేట వంటి ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి చెందుతున్న హౌసింగ్ ప్రాజెక్టులతో పాటు హౌసింగ్ బోర్డు కాలనీలు కూడా ఉన్నాయి.మెదక్ జిల్లాలో.. సంగారెడ్డి వంటి పట్టణాల్లో కూడా హౌసింగ్ బోర్డు ద్వారా అభివృద్ధి చేసిన గృహాలు ఉన్నాయి. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం ఈ జిల్లాల కేంద్రాలు మరియు వేగంగా వృద్ధి చెందుతున్న పట్టణాల్లో కూడా హౌసింగ్ బోర్డు కాలనీలు లేదా హౌసింగ్ బోర్డు లేఅవుట్లు ఉన్నాయి. ఇవి స్థానిక ప్రజలకు అందుబాటు ధరలలో గృహాలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయి.నల్గొండలో జరిగిన ఈ వేలంపాట.. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా వృద్ధి చెందుతుందో.. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నగరాలు, జిల్లా కేంద్రాల్లో భూమికి, గృహాలకు డిమాండ్ ఎలా పెరుగుతుందో స్పష్టం చేస్తుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వంటివి ఈ వృద్ధికి కారణమవుతున్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల సంకేతంగా చెప్పుకోవచ్చు.

# ఇసుక డంపులు సీజ్



జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామంలో నిలువ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక నిలువలు ఉన్నాయనే సమాచారంతో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఆదేశాలతో ఆర్ఐ భానుచందర్, గ్రామ కార్యదర్శి, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పరిశీలించారు. 9 చోట్ల అక్రమ నిలువలు గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. మొత్తం 168 ట్రాక్టర్ల ఇసుక ఉంటుందని పేర్కొన్నారు.

# రిపోర్టర్ దందా...

## వెలుగులోకి కొత్త కథనాలు

ఖమ్మం, జూలై 11,ఆ పత్రిక తెలుగు రాష్ట్రాలలోనే సంచలనమైన వార్తలను ప్రచురిస్తుంది. ఆ పత్రికాధిపతి దమ్మున్న జర్నలిస్టుగా పేరుపొందాడు. అటువంటి పత్రికలో ఖమ్మం జిల్లాలో అగ్రికల్చర్ బీట్ చూసే రిపోర్టర్ దందాలకు పాల్పడ్డాడు. అది కూడా అలాంటి ఇలాంటి దందా కాదు.. ఏకంగా సైబర్ నేరానికి పాల్పడ్డాడు. కోట్లు వసూలు చేశాడు. చివరికి పోలీసులకు చిక్కాడు. అతడి వ్యవహారం గురించి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు నిజంగానే చుక్కలు కనిపిస్తున్నాయి.కరీంనగర్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఖమ్మం జిల్లాలోని ఓ ప్రముఖ పత్రిక విలేకరిని అరెస్ట్ చేశారు. వాస్తవానికి అతడి అరెస్టు ఖమ్మం జిల్లాలో సంచలనం కలిగించింది. సదరు జర్నలిస్టు ఖమ్మం జిల్లాలోని ఓ పత్రికలో అగ్రికల్చర్ బీట్ చూస్తాడు. పేరుకు రిపోర్టర్ మాత్రమే.. అతడి దందాలు మాత్రం వేరే విధంగా ఉంటాయి. ఉదయం మొత్తం పడుకొని ఉంటాడు. రాత్రి మొత్తం మెలకువతో ఉంటాడు. ఇతడికి సపరేట్ గ్యాంగ్ ఉంటుంది. ఆ గ్యాంగ్ ఇతడు చెప్పిన పని చేస్తుంది.. ఇతడు చెప్పిన వ్యక్తిని ఆ గ్యాంగ్ ఏదైనా చేస్తుంది. అందుకే అతడంటే చాలామందికి హడల్. పైగా ఆ పత్రికలో పని చేసే పెద్ద తలకాయకు ఈ రిపోర్టర్ అత్యంత నమ్మకమైన వ్యక్తి. ఇతడి పై ఎన్ని ఆరోపణలు వచ్చినా.. ఎన్ని రకాలుగా విమర్శలు వచ్చినా ఆ పెద్ద తలకాయ ఆ విలేఖరిని కాపాడింది. అంతేకాదు కీలకమైన విభాగాలు అతడికి అప్పగించింది. దీంతో ఆ రిపోర్టర్ రెచ్చిపోయాడు.. విచ్చలవిడిగా దందాలకు పాల్పడ్డాడు. మేనేజ్మెంట్ వరకు వీటిని వెళ్లకుండా ఆ రిపోర్టర్ ను పెద్ద తలకాయ కాపాడింది.. పైగా ఆ రిపోర్టర్ తో సర్కులేషన్, యాడ్స్ చేయించడంతో మేనేజ్మెంట్ కూడా సైలెంట్ గా ఉండిపోయింది. ఎందుకంటే మేనేజ్మెంట్ కి కావాల్సింది సర్కులేషన్, యాడ్స్ మాత్రమే. బయట ఎన్ని దందాలు చేసుకున్న పర్వాలేదు. మేనేజ్మెంట్ కు ఇవ్వాల్సింది ఇస్తే సరిపోతుంది.చేస్తున్న దందాలు సరిపోవడం లేదని ఇటీవల ఆ విలేకరి సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో రెండు సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఆ నేరాలలో ఖమ్మం జిల్లాకు చెందిన ఈ రిపోర్టర్ ను కరీంనగర్ జిల్లా పోలీసులు నిందితుడిగా గుర్తించారు. బుధవారం అరెస్ట్ చేశారు.

క్రిప్టో కరెన్సీ ఇప్పిస్తానంటూ సదరు రిపోర్టర్ కోట్లలో పలువురిని మోసం చేసినట్టు తెలుస్తోంది. కేవలం కరీంనగర్ మాత్రమే కాకుండా మహారాష్ట్ర లోనూ ఇతడు పై సైబర్ నేరాలు నమోదైనట్టు తెలుస్తోంది. ఆ కేసుల్లో ఇతడిని నిందితుడిగా చేర్చినట్టు కరీంనగర్ పోలీసులు చెబుతున్నారు. ఖమ్మం నగరంలోని మరో మూడు సైబర్ క్రైమ్ కేసుల్లోనూ ఇతడి పేరు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఖమ్మం నగరంలో నమోదైన మూడు సైబర్ క్రైమ్ లలో ఇతడు ప్రమేయం ప్రత్యక్షంగా ఉందా? పరోక్షమైన పాత్ర పోషించాడా? అనే అంశాలపై దర్యాప్తు జరగాల్సి ఉంది.ఇతడు అరెస్టు అయిన నేపథ్యంలో.. ఇతడు గనుక ఆ వివరాలు చెబితే తమ ఉద్యోగాలతో పాటు.. తాము కూడా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆ పత్రికలో పనిచేస్తున్న ఇద్దరు ప్రముఖ వ్యక్తులు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

ఆ ప్రయత్నాలు విఫలం అయినట్టు తెలుస్తోంది. ఇతడి సైబర్ నేరాలకు ఆ ఇద్దరు ముఖ్య వ్యక్తులు కూడా తమ వంతు సహకారం అందించారని తెలుస్తోంది.

ఇతడు అరెస్టు అయిన తర్వాత వాళ్ళిద్దరూ తమ ఫోన్ లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారని తెలుస్తోంది.. అయితే పోలీసులు సదరు విలేకరి కాల్ డాటా మొత్తాన్ని పరిశీలించి.. మరింత లోతుగా సమాచారాన్ని సేకరించి అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సైబర్ క్రైమ్ పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆ రిపోర్టర్ చేతుల మోసపోయిన వారు కోరుతున్నారు..

# ఆ 8 కుటుంబాలకు దిక్కెవరు...

హైదరాబాద్, జూలై 11, సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో సిగాచీ పరిశ్రమలో సరిగ్గా పదిరోజుల క్రితం సంభవించిన భారీ పేలుడుతో 44మంది కార్మికుల ప్రాణాలు కొ?ల్పోయారు. ఇంకా 16 మంది వేరు వేరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పోయిన ప్రాణాలు తిరిగి తీసుకురాలేరు. కనీసం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించడంలోనూ సిగాచీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నేటికీ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది కార్మికుల మృతదేహాలు లభించలేదు. వారి ఆనవాళ్లు దొరకలేదు. కనీసం బూడిదైనా ఇవ్వండి మహా ప్రభో అంటూ పదిరోజులుగా ఫ్యాక్టరీ ముందు పడిగాపులు పడ్డ కుటుంబ సభ్యులు బరువెక్కిన గుండెలతో బోరున విలపిస్తున్నారు. చివరి చూపు చూడలేదు. అంతిమ సంస్కారలైనా చేస్తే, మా బిడ్డల ఆత్మశాంతిస్తుందని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, చూసి ఓపిక నశించి అలసిపోయారు. జస్టిన్, అఖిల్, వెంకటేష్, ఇర్ఫాన్ అన్సారీ, రాహుల్, శివాజీ, విజయ్, రవి ఇలా ఈ ఎనిమిది మంది సిగాచీ ప్రమాదం జరిగిన సమయంలో డ్యూటీలో ఉన్నారు. పేలుడు జరిగిన సమయంలో విధులు నిర్వహిస్తున్నట్లుగా కుటుంబ సభ్యులకు ఇచ్చిన సమాచారం ఆధారంగా స్పష్టమవుతోంది. అయితే పేలుడు తరువాత వీరి ఆచూకీ నేటికీ తెలియలేదు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యుల డిఎన్ ఏ లు పలుమార్లు సేకరించినా ఫలితంలేదు. ఆ ఎనిమిది మంది మృతదేహాలు గుర్తించడం మా వల్లకాదంటూ తాజాగా క్లారిటీ ఇచ్చిన అధికారులు, కుటుంబ సభ్యుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు 15లక్షలు ముట్టజెప్పి మీ ఇళ్లకు వెళ్లండంటూ తాత్కాలికంగా చేతులు దులుపుకున్నారు. తిరిగి మూడు నెలల తరువాత మేమే పిలుస్తామంటూ చెప్పి పంపించారు.ఈ మొత్తం వ్యవహారంపై ఆచూకీ దొరకని మృతుల కుటుంబ సభ్యుల వాదన మరోలా ఉంది. మృతదేహాల వెలికితీతలో మొదటి నుంచి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. సాధ్యమైనంత వేగంగా శిథిలాల తొలగింపు చేయాల్సి ఉండగా, నెమ్మదిగా తొలగింపు ప్రక్రియ జరగడంతో మృతదేహాల గుర్తింపు కష్టమవ్వడంతోపాటు, మాంసపు ముద్దలుగా విడిపోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది రోజులైనా ఆచూకీ లభించకపోవడంతో ఇప్పుడు మావల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో మృతుల ఆచూకీ లభించలేదని సర్టిఫికేట్ ఇవ్వమని వారి కుటుంబ సభ్యులు అడిగినా పట్టించుకోవడంలేదు. మేము నిర్ధారించము, మూడు నెలల తరువాత రండి అప్పుడు చూద్దామంటూ తేల్చిచెప్పడం దిక్కుతోచని స్థితిలో ఆచూకీ దొరకని 8 మందికి చెందిన కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వెనుదిరిగి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. సిగాచీ యాజమాన్యం ఘటనా స్థలానికి చేరుకోలేదు. డబ్బుతో ఏదైనా సాధ్యమే అన్నట్లుగా యాజమాన్యం తీరు కనిపిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిహారం ప్రకటించాం. మృతదేహాల కోసం ఆలోచించాల్సిన పనేలేదు అన్నట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లుతెత్తున్నాయి.ఐదు నెలల క్రితమే పెళ్లైన ఉప్పల్ కు చెందిన అఖిల్ ఫ్యాకర్టీలోకి వచ్చినట్లు భార్యకు మెసేజ్ పెట్టిన పదినిమిషాల్లోనే బ్లాస్ట్ జరిగింది. తండ్రికి ఏకైక ఆధారంగా ఉన్న జస్టిన్ ఇక తిరిగి రాడని తెలిసిన తండ్రి దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నాడు. శ్రీకాకుళం నుంచి ఉపాధి కోసం వచ్చిన వెంకటేష్ పరిస్థితి మరింత దయనీయం. తండ్రిని కంటికి రెప్పలా కాపాడుకునే వెంకటేష్ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడనే వార్త టివిలో చూసి నిర్ఘాంతపోయారు. సిగాచీ వద్దకు వచ్చిన తండ్రి, కాళ్లరిగేలా తిరిగి , బిడ్డకోసం చూసిన ఎదురు చూపులు ఇంకా సిగాచీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తునే ఉన్నాయి. నా బిడ్డ ఎముకలైనా ఇవ్వండయ్యా అని వేడుకున్నా ఆలకించేవారు లేరు.ఇలా సిగాచీ ప్రమాదంలో మిసైన మృతుల కుటుంబసభ్యుల హృదయవిదారక రోదనలు అంతులేనివి. ఇవన్నీ పట్టనట్లుగా వ్యవహించిన యాజమాన్యం చివరకు డబ్బు ఇచ్చి పంపుతున్నామంటూ వ్యవహరించిన తీరు, కనీసం అంతిమ సంస్కారాలు కూడా చేసుకునే అవకాశంలేని దుస్థితి, బాధితుల కుటుంబాలకు అంతులేని గుండెకోతను మిగల్చింది.

# స్కూలు బస్సు ఢీ కొని విద్యార్థికి తీవ్ర గాయాలు

కుషాయిగూడ లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో అదే స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. అక్షర పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న చైతన్య గోపిశెట్టి కుషాయిగూడ సుభాష్ చంద్ర నగర్ కాలనీకి చెందిన నుంచి సైకిల్ పై స్కూలుకు వస్తుండగా టిఎస్ 08యు1780 బస్సు వెనక నుండి ఢీ కొట్టడంతో చెయ్యి నుజ్జు నుజ్జుయ్యింది. దీంతో బాలుడిని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం పట్ల విద్యార్థి బంధువులు స్కూల్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు.

# వీర హనుమాన్ ఆలయంలో విగ్రహాలు ధ్వంసం

పటాన్ చేరు సంగారెడ్డి జిల్ల పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వీరా హనుమాన్ ఆలయంలో విగ్రహాలు ధ్వంసం అయ్యాయి.పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రారం గ్రామంలో,హనుమాన్ విగ్రహం వెనుకాల గల మకరతోరనం, ధ్వజస్తంభం ముందన్న ఒంటె విగ్రహాన్ని, లోపల ఉన్న సీసీ కెమెరాలను మతిస్థిమితం లేని వ్యక్తి ధ్వంసం చేసాడు. విషయం తెలుసుకుని ఆలయం వద్దకు రుద్రారం గ్రామ పెద్దలు గ్రామస్తులు, హిందూ సంఘాల నాయకులు చేరుకున్నారు. పోలీసుల అదుపులో మతిస్థిమితం లేని బీదర్ కి చెందిన వ్యక్తి వున్నాడు. ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

## అన్నను హతమార్చిన తమ్ముడు

మెదక్ కొల్చారం మండలం అంసాన్ పల్లి కల్లు డిపోలో దారుణ హత్య జరిగింది. సొంత అన్ననే బండరాయితో మోది , కల్లు సీసాతో పొడిచి తమ్ముడు చంపాడు. మృతుడు రమావత్ మంత్య (45) వసురాం తండాకు చెందిన వ్యక్తి. భూ తగాదాలు, అప్పుల విషయంలో కళ్ళు డిపోలో అన్నదమ్ముల గొడవ చెలరేగింది. ఇద్దరికీ మాట మాట పెరిగి క్షణికావేశంలోకల్లు డిపో లో బండరాయి తో మోది తమ్ముడు హత్య చేసాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మంత్యా మృతి చెందాడు. తరువాత మోహన్ పోలీసులకు లొంగిపోయాడు. కోల్చారం పోలీసులు కేసు నమోదు చేసారు.

## అబ్కారీ కార్యాలయం ముందు సీపిఎం నిరసన

హైదరాబాద్ కూకట్పల్లి కల్తీకల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... నాంపల్లి లోని అబ్కారీ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమం జరిగింది. కల్తీ కల్లు మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు.. దోషులను హత్యానేరంపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ?? రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లు కాంపౌండ్లను తనిఖీ చేయని ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది" అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ "సమయపాలన మా క్రమశిక్షణ" నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్ధ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 – 1989) ఒకరు. ఆయన 1966–67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. 'యువభారతి' సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు. కృష్ణమూర్తి సికింద్రాబాదులోని యువభారతి సాహిత్య, సాంస్కృతిక సంస్థకు 1968 నుంచి 20 ఏళ్లపాటు నిర్వహించారు. యువభారతి సంస్థకు అధ్యక్షుడిగా ఉండి తెలంగాణలో సాహిత్య వికాసానికి కృషి సల్పినారు. 1979 నుంచి 1985 వరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, 1986 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యదర్శిగా ఉంటూ తెలుగు సాహిత్య లోకానికి ఎనలేని సేవలు చేశారు. సంస్కృతాంధ్ర భాషా సాహిత్యంలో కాకుండా ఉర్దూ భాషా సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేశారు. హిందీ, ఇంగ్లీషు భాషా నైపుణ్యాలు కూడా ఉండేవి. నిజాం కళాశాలలో డిగ్రీ చదువు కున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి సి. నారాయణ రెడ్డి పర్యవేక్షణలో కవి సమయములు అనే అంశం మీద పరిశోధించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి పి.హెచ్.డి పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ప్రొఫెసర్గా పనిచేసి రిటైర్ అయ్యారు. వెలుగు చూపే తెలుగు పద్యాలు, దేశమును ప్రేమించుమన్నా, లక్ష్మణుడు, వీచికలు, కవి సమయములు, దశరూపక సందర్శనం, భావన, ఇరివెంటి వ్యాసాలు తదితర రచనలు గావించారు. పఠనీయం శీర్షికతో 39 ఉత్తమ గ్రంథాల పరిచయాలు రాశారు. ఆయన పాలమూరు జిల్లా మాండలికంతోపాటు కరీంనగర్ జిల్లా మాండలికంలో కూడా కథలు రాశారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక సంస్థల కార్యకలాపాలకు విశేష సేవలందించాడు. కథలు, కవితలు, వ్యాసాలు, పీఠికలు, సమీక్షలు రచించారు. 1989 ఏప్రిల్ 26వ తేదీన మరణించారు.

# ప్రణాళికలుంటే జనాభా కూడా వరమే!

జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుని, చక్కని ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి. అలా చూస్తే అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ దేశం సమర్ధవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదల సమ స్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించ వచ్చు. జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చిన ఆ దేశం జనాభా వన రులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది. భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే దేశంలో యువ జనాభా 65శాతం (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థికవృద్ధికి దోహద పడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్–ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ–నగర అసమానతలను తగ్గించవచ్చు. సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి అధిగమించవచ్చు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి, అనురాధ



సిద్దిపేట గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ అవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?

**ప్రభుత్వాలు, పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటి?**

**టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు?**

**మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?**

**తక్షణమే వాళ్లను తొలగించాలి**

**ధూపదీప నైవేద్యాలకు నోచుకుని ఆలయాలను, పురాతన దేవాలయాలను టీటీడీ ఆదుకోవాలి**

**కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలి**

**ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్**

**కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్‌బండికి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎంసహా పలువురు ప్రముఖులు**

తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు.

ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... ఈరోజు జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. ఈ దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నా.తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను, అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులను కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని కోరుతున్నా. కరీంనగర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెంటనే నిర్మించాలి. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్దతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలి. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వాళ్లను కొనసాగించడం కరెక్ట్ కాదు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదు. ఇది హిందువుల ఆస్తి. నేనడుగుతున్నా... మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకుని హిందువులు వెళితే ఉద్యోగాలిస్తారా? ఇవ్వరు కదా? అట్లాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు? ప్రభుత్వాలు, పాలకులు మారినా ఇంకా ఈ ఆనవాయితీని కొనసాగించడం మంచి పద్దతి కాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని కోరుతున్నా.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అధికారులు.




సిద్దిపేట రాష్ట్రంలోని అన్ని ఈవిఎం గోదాం ల తనికిలో బాగంగా శుక్రవారం హైదరాబాద్ నుండి అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు ఈవిఎం నోడల్ ఆఫీసర్ హరిసింగ్, ఈవిఎం కన్సల్టెన్సీ ఆఫీసర్ ప్రసాద్ కలెక్టర్ పక్కన గల ఈవిఎం గోదాం ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి పరిశీలించారు.లాగ్ బుక్ నీ వెరిఫై చేసి అందులో సంతకం చేశారు. సెక్యూరిటీ మరియు సిసి కెమెరా మానిటరింగ్ రూమ్ పని తీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టు 24/7 గట్టి బందోబస్తు తో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. రెవెన్యూ అధికారులు తరచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# జ్ఞానాన్ని ప్రసాదించే పుణ్యక్షేత్రాలే పాఠశాలలు








విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల బాధ్యతే కీలకమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ఈరన్న నాయక్,అభిప్రాయపడ్డాడు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పండుగ వాతావరణం తలపించింది. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో జాతర వాతావరణాన్ని తలపించాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ఈరన్న నాయక్, మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు అతిథులతో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇలాంటి సమావేశాలు సాధారణంగా ప్రవేట్ పాఠశాలల్లో ఉండేవి. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో నిధులకు ఏమాత్రం లెక్కచేయకుండా పండుగ వాతావరణంలా నిర్వహించడం గర్వకారణంగా ఉందని అన్నారు. అలాగే పాఠశాల కో ఆప్షన్ మెంబర్ ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల మధ్య అన్యోన్యత భావం ఏర్పడుతోంది. పిల్లల సమస్యలను వారి అలవాట్లపై తల్లిదండ్రులతో చర్చించే అవకాశం ఆత్మీయ సమావేశంలో ఉంటుందని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి అందరూ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ఈరన్న నాయక్, పి. జ్యోతి (ఉపాధ్యాయురాలు ), బి (లక్ష్మీదేవి ), లాడెన్ ( టిడిపి మైనార్టీ నాయకుడు ), ఎస్. సలాం ( కమిటీ చైర్మన్ ), రామేశ్వరి ( వైస్ చైర్మన్ ), ఎస్. ఖాజా మొహిద్దిన్ ( కో ఆప్షన్ మెంబర్, 4 వార్డు ఇంచార్జ్ ), ఐసిడిఎస్ ( జి. అనురాధ ), ఆశ వర్కర్లు వడ్డే ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు 16 నూతన ద్విచక్ర వాహనాలు

### ప్రారంభించిన కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

### ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు.



బద్వేలు ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఒక బుల్లెట్ వాహనం, 15 – అపాచి ఆర్.టి.ఆర్ ద్విచక్ర వాహనాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రారంభించారు.

రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. జిల్లాలోని కడప ట్రాఫిక్ పియస్ కి 7 , ప్రొద్దుటూరు ట్రాఫిక్ పియస్ కి 4 , పులివెందుల ట్రాఫిక్ పి.ఎస్ కు 2, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు కు ఒకొక్కటి చొప్పున నూతన వాహనాలు కేటాయిస్తున్నామన్నారు

విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈవాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు.



ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, ఆర్.ఐ లు వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, కడప ట్రాఫిక్ సి.ఐ జావీద్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ దేవకిరణ్, కడప కమాండ్ కంట్రోల్ సి.ఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోవూరు టీడీపీ లో కలకలం

### కష్టపనిచేసిన తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదే

### ప్రెస్ మీట్ లోనే పురుగుల మందు తాగిన టిడిపి

### జిల్లా మైనారిటీ నేత ఇమామ్ బాషా

కోవూరు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ విడవలూరు మండలం, ముదివర్తి పాలెంకు చెందిన టిడిపి పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి ఇమామ్ భాష స్థానిక టిడిపి కార్యాలయం మీడియా సమావేశం నిర్వహించి ఎన్నో సంవత్సరాలుగా తాను టిడిపి పార్టీలో కష్టపడి పనిచేస్తున్న తన ఆస్తులు అమ్ముకుని పార్టీ ఎదుగుదలకు కృషి చేశానని తన బిడ్డ జీవితంలో వచ్చే డబ్బులు కూడా తాను టిడిపి కోసం ఖర్చుపెట్టిన బాకీలు తీర్చేందుకు ఈఎంఐ కడుతున్నానని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా పట్టుమని 100 మంది కూడా టిడిపి పార్టీ తరఫున వైసీపీకి ఎదురుగా నిలబడలేదని అలాంటి కష్ట కాలంలో కూడా టిడిపి కోసం తాను ఎంతో కష్టపడి పనిచేశానని టిడిపిలో ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గెలిచేందుకు తనవంతు కృషి చేశానని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడి పనిచేసిన టిడిపి కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో సంవత్సరాలుగా కష్టపడ్డా తనకు మాత్రం గుర్తింపు లేకుండా పోయిందని నియోజకవర్గంలో ఏ చిన్న అభివృద్ధి పని వచ్చిన ఎవరెవరికో కాంట్రాక్ట్ పనులు ఇస్తున్నారని వివాదరహితం, అవినీతి రహితంగా ఉండాలని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చెప్పిన పిలుపుమేరకు కట్టుబడి ఉన్నానని కానీ తన ప్రాంతంలో అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే తానే అడ్డుకున్నారని అడ్డుకున్నందుకు తనపైనే కేసులు పెట్టారని ఈ విషయాలు తెలుపుకునేందుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి ఫోన్ చేసిన సరిగా స్పందించడం లేదని తాను టిడిపి పార్టీలో కష్టపడి పనిచేసిన అవమాన పరుస్తున్నారని తన చావుతోనైనా టిడిపి కార్యకర్తలకు విలువ రావాలని మీడియా సమావేశంలోనే ఇమామ్ భాష పురుగుల మందు తాగాడు.

# అమ్మ, పెద్దమ్మ ఇద్దరూ కావాలి



హైదరాబాద్, జూలై 11 తెలుగు మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది" అని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయన హిందీని రాష్ట్ర భాషగా సమర్థిస్తూ, దాని ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హిందీని "రాష్ట్ర భాష"గా అభివర్ణించారు, ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుందని పేర్కొన్నారు. "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు? హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం." అని పిలుపునిచ్చారు. హిందీని నేర్చుకోవడం ద్వారా భారతీయులు మరింత బలపడతారని, ఇది జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. "హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు, మరింత బలపడటం" అని పవన్ స్పష్టం చేశారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వలనే కదా ఐటీ రంగంలో అందిపుచ్చుకోగలిగాం. అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం వచ్చే పరిస్థితి ఏం లేదన్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భారతీయ భాషలను మాతృభాషలుగా గౌరవించాలని, అయితే హిందీని "పెద్దమ్మ" లాంటి భాషగా భావించాలని సూచించారు. ఇంట్లో మాతృభాషను మాట్లాడవచ్చని, కానీ రాష్ట్ర , దేశ సరిహద్దులను దాటినప్పుడు హిందీ రాష్ట్ర భాషగా ఉపయోగపడుతుందని అన్నారు. హిందీపై రాజకీయాలు చేయడం సరికాదని, కొందరు దీనిని రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. విదేశీయులు భారతీయ భాషలను నేర్చుకుంటున్న సమయంలో, భారతీయులు హిందీపై భయం లేదా ద్వేషం చూపడం దురదృష్టకరమని అన్నారు. "ఒకపక్క విదేశీయులు మన భాషలు నేర్చుకుంటుంటే, మనకు మన హిందీ భాషపై ఎందుకు భయం, ద్వేషం చూపిస్తున్నామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఉదాహరణకు సినిమాల పరంగా చూసుకుంటే సౌత్ ఇండియన్ సినిమాలలో 31 శాతం శాతం సినిమాలు హిందీలో డబ్ అయ్యి ఆదాయం వస్తుంది. ఇలా వ్యాపారాలకు హిందీ కావాలి, నేర్చుకోడానికి మాత్రం హిందీతో ఇబ్బందేంటి అని పవన్ ప్రశ్నించారు. ఖుషీ సినిమాలో ఏ మేర జహా అని ఎందుకు పెట్టాలంటే అప్పట్లోనే నాకు హిందీ భాష పైన ఉన్న గౌరవం. ఒక తెలుగు సినిమాలో హిందీ పాట పెట్టాల్సిన అవసరం ఎందుకు ఒచ్చింది అంటే మాతృ భాష తెలుగు ఐతే రాష్ట్ర భాష హిందీ ఇది చెప్పడానికే చేసాను అలా అని తెలిపారు. తమిళనాడు, కర్ణాటకతో పాటు మహారాష్ట్రలోనూ హిందీ వివాదం ఉంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ హిందీని రాష్ట్ర భాషగా, జాతీయ సమైక్యతకు సాధనంగా సమర్థిస్తూ, మాతృభాషలకు గౌరవం ఇవ్వాలని సూచించడం ఆసక్తికరంగా మారింది.

# కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







కోహెడ శనిగరం గ్రామంలో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యతతో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందించారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాటి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేకమంది గొప్ప కవులు అనేక పద్యాలు రాశారని వాటిని కంఠస్థం చేసుకుని వాటి భావాలను అవగాహన చేసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదేవిధంగా ఆయా కవుల గొప్పతనాన్ని, దేశభక్తిని గుర్తుతెరిగి వారి స్ఫూర్తితో దేశ సేవకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, ఏడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, కోహెడ తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో బిఆర్ఎస్ నాయకుడి అరెస్ట్ తో ఆందోళన...

### తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ నేతలను కోర్టులో దోషులుగా నిలబెడుతామని పుట్ట మధు హెచ్చరిక

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ అరెస్టు ఆందోళనకు గురిచేసింది. రామగిరి మండలం నాగేపల్లి లో ప్రేమ వివాహం చేసుకున్న జంటకు టిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ బాసటగా నిలిచారు. ప్రేమ వివాహం చేసుకున్న యువతి అదృశ్యమైనట్లు పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారించేందుకు పోలీసులు నాగేపల్లికి వెళ్లగా సత్యనారాయణ తో పాటు పలువురు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తమ విధులకు ఆటంకపరిచారని సత్యనారాయణ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో టిఆర్ఎస్ కార్యకర్తలు రామగిరి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. స్వల్ప ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు సత్యనారాయణ ను గోదావరిఖనికి తరలించి ఈ రోజు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నుంచి బెయిల్ ఇవ్వడంతో విడుదలైన సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్రమ కేసులతో అరెస్టు చేసిన మంథని సిఐ, రామగిరి ఎస్సైలను సస్పెండ్ చేసి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని బోర్డులు పెట్టుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు, అయన తమ్ముడు శ్రీనుబాబును కోర్టులో దోషులుగా నిలబెడుతామని పుట్ట మధు హెచ్చరించారు.

# జనాభా నిర్వహణకు పాలసీలు..



విజయవాడ, జూలై 11 మ్మడి కుటుంబాలు మళ్లీ రావాలని, ప్రస్తుతం చేయాల్సింది జనాభా నియంత్రణ కాదని.. నిర్వహణ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. జనాభాను భారం కాకుండా, ఆస్తిగా భావించే రోజులు వచ్చాయన్నారు. మితి మీరిన జనాభా నియంత్రణ వల్ల ఎంతో నష్టపోయామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వెలగపూడిలోని సచివాలయంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవంలో పాల్గొన్ని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కొన్ని దేశాల్లో సంతానోత్పత్తి తగ్గడంతో ఏజింగ్ సమస్య వచ్చిందని, యువత తగ్గడంతో అక్కడ పనిచేసే శక్తి తగ్గిపోయిందన్నారు.'ప్రపంచంలో పలు దేశాల్లో పిల్లలను కనడం తగ్గించారని, దాని వల్ల అక్కడ శ్రామిక శక్తి తగ్గిపోయి సంపాదించే వారు తగ్గిపోతన్నారు. మొన్నటివరకూ ఫ్యామిలీ ప్లానింగ్ కోసం పనిచేశారు. ఇప్పుడు జనాభా నిర్వహణపై ప్లాన్ చేయాలి. రాష్ట్ర, భారత్ భవిష్యత్తు కోసం పనిచేయాలి. వికసిత్ భారత్ లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 సక్సెస్ కావాలి. జనాభానే మన ఆస్తి, మన సంస్థ. అభివృద్ధి చెందాలంటే యువత కావాలి. తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో అగ్ర స్థానంలో ఉండటం మనకు గర్వకారణం. దేశమంటే మనుషులు అనే నినాదానికి తగ్గట్లుగా పనిచేసి ఫలితాలు సాధించాలి.గతంలో స్థానిక సంస్థల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పోటీ చేయడానికి అర్హత లేదని చట్టం తీసుకొచ్చాం. నేడు జనాభా నిర్వహణ కోసం ప్రయత్నిస్తున్నాం. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు పాలసీలు తీసుకొస్తాయి. లేకపోతే సమస్యలు తప్పవు. ఉమ్మడి కుటుంబాలు మళ్లీ రావాలి. దాంతో ప్రతిరోజూ కుటుంబసభ్యులు కూర్చుని మాట్లాడుకుంటే మీ సమస్యకు పరిష్కారం దొరకుతుంది. 2.1 గా ఉండే ప్రత్యుత్పత్తి రేటు 1.7కి పడిపోయింది. ప్రజలు లేకపోతే అభివద్ధి లేదు. త్వరలోనే జనాభా నిర్వహణకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు ముఖ్యంగా యువతే ఆస్తిగా మారుతున్న దేశాల్లో భారత్ ఒకటి. ఓ కుటుంబంలో 7 మంది ఉంటే అందరికి తల్లికి వందనం ఇచ్చాం. జనాభా నిర్వహణపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అది నిదర్శనం.'దక్షిణ భారతదేశంలో చర్చ జరుగుతోంది. ఇక్కడి జనాభా తగ్గింది కనుక పార్లమెంట్లో సీట్లు తగ్గిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. హైదరాబాద్ లో అభివృద్ధి అయింది. దేశంలోని అన్ని ప్రాంతాల నుచి ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ వసతులు మెరుగయ్యాయి. జనాభా నియంత్రణ చేయాలని అనుకున్నప్పుడు సవాళ్లు ఎదురైనా తట్టుకుని నిలబడ్డాం. మహిళలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ తీసుకొచ్చిన చట్టంతో మహిళలకు ఆస్తి హక్కు వచ్చింది. మహిళా యూనివర్సిటీ పెట్టింది ఎన్టీఆర్. ఇంటికి పరిమితమైన మహిళల్ని డ్వాక్రా, మెప్మా ద్వారా వారికి అవకాశాలు కల్పించాం. భవిష్యత్తులోనూ పనిచేసేలా ఆలోచించాం. సమైక్యాంధ్రలో దేశంలోనే తొలిసారిగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ప్రభుత్వం మాది. ఇంటి పనుల్లో మగవాళ్లు సహకరించాలని సూచించాం. ఆడబిడ్డలు సంపాదనకు బయటకు వెళ్లి వస్తే ఇంటికి వచ్చాక వారికి టీ పెట్టి ఇవ్వాలని మగవారికి చెప్పాం. కాలేజీల్లో వారికి ప్రత్యేకంగా సీట్లు కేటాయించాం' అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
## రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 11:(ప్రజా బలం ప్రతినిధి)**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.

సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్, వేములవాడ నాంపల్లి ఐ రోడ్ , అనుపురం , ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.



జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు.

ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వ్యా అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు.

జిల్లాలో ఉన్న సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహారం అందజేత
## రూ. 10 లక్షల విలువైన చెక్కు అందించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై – 11 (ప్రజాబలం ప్రతినిధి)**గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహార చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు. అనారోగ్య కారణాలతో మరణించాడు. వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ. 10, 81,121 చెక్కు వచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశం భార్య ముత్యం పద్మకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు.:నా

# శబ్ద కాలుష్యంపై బజరంగ్ సేన తెలంగాణ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించింది



హైదరాబాద్, 11 జూలై 2025:నగరం అంతటా మసీదులపై ఏర్పాటు చేసిన లౌడ్‌స్పీకర్ల వల్ల కలిగే శబ్ద కాలుష్యం సమస్యపై అధికారికి వినతి పత్రం సమర్పించడానికి బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌ను కలిసింది.ఈ ప్రతినిధి బృందంలో శ్రీ రాఘవ మనీ (వైస్ ప్రెసిడెంట్), శ్రీ మనోజ్ మొగల్గిడ్డి (గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు), శ్రీమతి కీర్తి అవస్థి (జనరల్ సెక్రటరీ, మహిళా మోర్చా), శ్రీ వీరేందర్ అవస్థి (అధ్యక్షురాలు, హుప్పుగూడ – చోటు) మరియు సంస్థలోని ఇతర ముఖ్య సభ్యులు ఉన్నారు.

ప్రజల శాంతి మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, ముఖ్యంగా తెల్లవారుజామున మరియు రాత్రి సమయంలో శబ్ద కాలుష్య మార్గదర్శకాలు మరియు నిబంధనలను కఠినంగా అమలు చేయవలసిన అవసరాన్ని ప్రతినిధి బృందం నొక్కి చెప్పింది.

# పారదర్శకంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక, మట్టి సమస్య రాకుండా చర్యలు
## ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 11: (ప్రజాబలం ప్రతినిధి)**పారదర్శకంగా లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండల కేంద్రం మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 94 ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని, ఇండ్లు పోందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల వద్ద రోడ్డు, ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మోరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో సాండ్ ట్యాక్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 200 మంది యువకులకు వాహనాలు అందించే వారి ద్వారా ఇసుక మట్టి తరలింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తాలారీ రాణి పీడీ,హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి ఎంఎ భారతి, తాసిల్దార్, ఎంపీడీవో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.:నా

# రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11 :** ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ–మద్యనిషేధ, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి–జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల సంబంధిత ఏర్పాట్లను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, దండేపల్లి, మంచిర్యాల, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు రోహిత్ దేష్పాండే, రఫతుల్లా,శ్రీనివాసరావు దేశ్పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మండల తహశిల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి పరిశీలించారు.ప్రముఖుల పర్యటన ఉన్నందున పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్, జె. రాజేశ్వరి





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 11 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రభుత్వ వైద్య కళాశాల రాజన్న సిరిసిల్ల ప్రిన్సిపల్ గా డాక్టర్, జె. రాజేశ్వరి (ఏం.డి.), అడిషనల్ డి.ఎమ్.ఈ., ప్రముఖ సీనియర్ ప్రొఫెసర్, (ఓబిజీ) పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇట్టి బాధ్యతలను డాక్టర్ బి. లక్ష్మీనారాయణ (ఎం.డి., డి.సి.హెచ్), ఇంచార్జ్. ప్రిన్సిపల్, ప్రొఫెసర్ %డ% హెచ్ ఓ డి స్వీకరించారు.డాక్టర్ జె. రాజేశ్వరి ప్రొఫెసర్ , సీనియర్ గైనకాలజిస్ట్ గా కాకతీయ వైద్య కళాశాల అనుబంధ ప్రసూతి ఆసుపత్రి, వరంగల్ నందు ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి గా బాధ్యతలను నిర్వర్తించి, పదోన్నతిపై ప్రభుత్వ వైద్య కళాశాల రాజన్న సిరిసిల్ల ప్రిన్సిపల్ (అడిషనల్ డి.ఎమ్.ఈ.) గా బాధ్యతలను స్వీకరించారు. డాక్టర్ జె. రాజేశ్వరి ప్రొఫెసర్ ,సీనియర్ గైనకాలజిస్ట్ గా ఉస్మానియా వైద్య కళాశాల అనుబంధ ప్రసూతి ఆసుపత్రి, హైదరాబాద్ లో, ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ మరియు అనుబంధ జనరల్ ఆసుపత్రి నందు అసోసియేట్ ప్రొఫెసర్ గా , ప్రభుత్వ వైద్యశాల మిర్యాలగూడ నందు వైద్య సేవలు అందించి పదోన్నతిపై ప్రిన్సిపల్ ,అడిషనల్ డి. ఎమ్. ఈ. గా పదవి బాధ్యతలు స్వీకరిస్తునందుకు హర్షం వ్యక్తం చేశారు.డాక్టర్ బి. లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్, ఒక సంవత్సర కాలం పాటు సేవలు అందించి డాక్టర్. జె. రాజేశ్వరి (ఎం.డి.), అడిషనల్ డి.ఎమ్.ఈ. పదవి బాధ్యతలను అప్పగిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కళాశాల బోధన , అనుబంధ ఆసుపత్రి బోధన , బోధనేతర సిబ్బంది సంవత్సర కాలం పాటు వైద్య విద్యార్థులకు విద్య బోధన ,నాణ్యమైన వైద్యాన్ని అందించడంలో సహకరించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న విప్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణం తూర్పు వాడ మున్నూరు కాపు కులస్తులు మత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకుడు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోటరాజు, కొండ శేఖర్, బొందిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా బోనాల పండుగ



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి బోనాలతో మహిళలు ఊరేగింపుగా పోతురాజు విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో,యువకులు భక్తి పాటల నృత్యాలతో డప్పు వాయిదాల మధ్యన అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది,కుమ్మరివాడ నుండి మొదలైన బోనాలు గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరము వరకు చేరుకొని మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు,ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు దొడ్ల శివయ్య, సూరి, మల్లేశం, గణేష్,నారాయణ,లింగయ్య, వెంకట్,16వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గుజ్జరి శంకర్,కుమ్మరి సంఘం నాయకులు,పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కుటుంబం- తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం నందు ఘనంగా శ్రీ విశ్వ గురుపౌర్ణమి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి జులై11 (ప్రజాబలం)** ఖమ్మం ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి స్థాపించిన స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ ప్రాంతంలో గల ఎస్.ఆర్. ఫంక్షన్ నందు వారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రొఫెసర్ సి. సరిత ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోపన్యాసం చేసారు. సభనుద్దేశించి మాట్లాడుతూ, “ఇతరుల భావాలను అర్థం చేసుకుని, సానుభూతితో వారికి సహాయం చేయాలనే ఆలోచనను కలిగించే భావమే - మానవత్వం. కానీ సామజిక వాస్తవిక పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉండి, పరస్పర అనుమానం, అవమానం, అహంకార, శతృభావం వంటివి, మనిషికి వారసత్వంగా వస్తున్నాయి. వాటి ఫలితంగా మనిషి నైతిక పతనం చెందుతూ, మానవ సమాజం వినాశనం వైపు వడివడిగా అడుగులు వేస్తుంది. మనిషిలో పశు త్వాన్ని, క్రూరత్వాన్ని తొలగించి, మానవ సహజ తత్వమైన మానవత్వాన్ని మనిషిలో నాటడమే దీనికి ఏకైక పరిష్కారం. మనిషిలో మానవత్వం - సమాజంలో ఆత్మీయతా భావం స్థాపించడమే లక్ష్యంగా, శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు, వారి జీవితాన్ని మానవ జాతికి అంకితం చేసారు” అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరొక ఆత్మీయ అతిథి ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ శ్రీ డా. రాజశేఖర్ మాట్లాడుతూ, “ మనిషిలో మానవత్వం పెంపొందించడానికి , అలాగే ఆధ్యాత్మికంగా ప్రస్థానం సాగించడానికి “ధ్యానమనోప్రస్థాన (ఆసన - ప్రాణాయామ -ధ్యాన) సాధనను శ్రీ గురు విశ్వస్ఫూర్తి సూత్రీకరించి మానవాళికి మార్గోపదేశం చేస్తున్నారు. ఇలాంటి గురువు దొరకడం జన్మ ధ్యన్యతే” అని తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమాలలో మరొక వైద్యాధికారి శ్రీ డా. డి. రామారావు కూడా ప్రసంగిస్తూ “మానవులంతా మానవతతో, వసుదైక కుటుంబంగా “గ్లోబల్ మానవతా స్ఫూర్తిని నెలకొల్పడమే ధ్యేయంగా, ఈ ట్రస్ట్ అవిరామ కృషి చేస్తుంది” అని తెలియజేసారు. ఈ గురు పౌర్ణమి కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్టీ శ్రీ జె. వెంకటేశ్వరరావు, ట్రస్ట్ జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ లతో పాటు,, శ్రీ కె. వెంకటేష్, శ్రీ కె. రాధాకృష్ణ, శ్రీమతి శ్రీకళా రెడ్డి, శ్రీమతి శ్రీలత, తదితరులు పాల్గొన్నారూూ



# బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 11:**మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని రామన్ కాలనీ చెందిన కటకం శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బిజెపి నాయకులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే దుర్గం అశోక్ మాతృమూర్తి కీర్తిశేషులు దుర్గం మంజుల జ్ఞాపకార్థంగా 25 కిలోల రైస్ బ్యాగును కటకం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, పట్టణ ఉపాధ్యక్షులు పోతునూరు రాజేందర్, దుర్గం సత్యంబాబు, ఎర్రోజుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# ఉత్తమ సర్జన్ గా డా. పెంచలయ్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 11 (ప్రజాబలం ప్రతినిధి)** ఉత్తమ సర్జన్ గా డా. పెంచలయ్య అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ రోజు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ ప్రభుత్వ సర్జన్ డా. పెంచలయ్య కి ఉత్తమ సర్జన్ గా ప్రశంసా పత్రం అందజేశారు.గత సంవత్సరం జిల్లాలో అత్యధిక ఆపరేషన్లు చేసినందుకు ఈ పురస్కారం లభించింది.ఇదే పురస్కారాన్ని గతంలో ఐదు సార్లు వివిధ ప్రాంతాల్లో అందుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఏంజెలీనా,డా.అనిత,డా.సంపత్,డా.గీతాంజలి ,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలపై జరిగే నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి.**

**జిల్లా షి టీమ్ బృందాలు ఆకతాయిల చెక్ పెట్టేలా నిరంతరం నిఘా ఉంచాలి.**

**సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ చేతన ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/శుక్రవారం నాడు జిల్లా భరోసా కేంద్రాన్ని ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఎస్పి చేతన ఐపీఎస్ సందర్శించారు,ఈ సందర్భంగా చేతన ఐపిఎస్ భరోసా సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు,ప్రతీ రికార్డును ఆన్లైన్ చేయాలని సూచించారు,భరోసా సెంటర్ కు వచ్చిన బాధ్యత మహిళలకు అన్ని రకాల సేవలు ఒకే గొడవ కింద అందించే విధంగా చూడాలని భరోసా సిబ్బందికి సూచించారు,జిల్లా పోలీసు శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలో తదితర శాఖల సమన్వయంతో బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగే విధంగా మెడికో,





లీగల్ సేవలు అన్ని భరోసా సెంటర్లో నిర్వహించే విధంగా చూడాలని అన్నారు,అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో,అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని,వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు,షి టీమ్ బృందాలు వివిధ స్కూల్స్, కళాశాలల వద్ద విద్యార్థుల భద్రతకై నిరంతరం గస్తీ కాస్తూ ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలని అన్నారు,ఈ విజిటింగ్ భరోసా నోడల్ అధికారి సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ ఈ.సంజీవ రావు, ఇన్స్పెక్టర్ రామానాయుడు, భరోసా సెంటర్, షి టీమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్షలు,24 మందికి జరిమానాలు.**

**మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్ కి 20 రోజుల జైలు శిక్ష,10,000 జరిమానా.**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన జైలు శిక్ష, జరిమానా తప్పదు.**

# వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/- రూపాయల జరిమానా, 20 రోజుల జైలు శిక్ష, ఇద్దరికీ 3000 రూపాయల జరిమానా పది రోజుల జైలు శిక్ష, ముగ్గురికి మూడు వేల రూపాయల జరిమానా ఏడు రోజుల జైలు శిక్ష, 20 మందికి ఐదువేల రూపాయల జరిమానా రెండు రోజుల జైలు శిక్ష, 13 మందికి మూడు వేల రూపాయల జరిమానా రెండు రోజుల జైలు శిక్ష, ఆరుగురికి 3000 రూపాయల జరిమానా రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 19 మందికి 3000 రూపాయల జరిమానా, ఐదుగురికి ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ రాజు ఆధ్వర్యంలో మందుబాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుస్తూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు ఏర్పడతాయని, ట్రాఫిక్ రోడ్ భద్రత నియమ నిబంధన ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన జైలు శిక్ష, జరిమానా తప్పదు.

## పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.
## మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 11 :** పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 11 :** శుక్రవారం గోవిందరావు పేట మండలంలోని మొట్లగూడెం లో రాండ్స్టాడ్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ వారి సహకారంతో, సమ్మక్క సారలమ్మ అడవి ఆదివాసి సహకార సమాఖ్య అడ్డాకుల ప్లేట్ తయారీ యూనిట్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.



అంతకుముందు వన మహెూత్సవంలో భాగంగా మంత్రి మొక్కను నాటారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ రమేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అక్యూల్, స్వాప్న విట్టల్, సంయుక్త మిక్కిలినేని, షైల్ దాసికా, సి ఎస్ ఆర్ టిమ్ ప్రణథి పూర్ణ, సైలాజా, వంశీ కృష్ణ, వినయ్ వంగళ, స్మిత కదారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శుక్రవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపేట వేస్తుందని.... బండి రమేష్



**కూకట్పల్లి (ప్రజబలం) జులై 11** :కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయసాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పై మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నివాసంలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ బట్టి విక్రమార్క పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు రమేష్ తో పాటు పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, నర్సారెడ్డి, భూపతిరెడ్డి ,తదితరులు పాలాభిషేకం చేశారు.

## చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున 20 లక్షల పరిహారం చెల్లించాలి.. ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి (ప్రజబలం )జులై 11:** కూకట్పల్లి కల్లు కాంపౌండ్ లో చనిపోయిన వారి ఇళ్ళకి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు,జన సమూహం మధ్యలో ఉన్న కల్లు కాంపౌండ్లను మూసివేయాలి అని అదేవిధంగా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున 20 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఈ ఘటనకు కారకులైనటువంటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కల్తీ కల్లు ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో అలసత్వం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఆ కాంపౌండ్స్ ను నడిపిస్తుండడంతో వాటిపై చర్యలు తీసుకోవడం లేదని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఘటన జరిగిన వెంటనే కల్లు కాంపౌండ్స్ అధికారులు తెలుపుతున్న తానే స్వయంగా కాంపౌండ్లోకి వెళ్ళామని ఎక్కడ సీజ్ చేశారో చూపించాలని ప్రశ్నించారు. ఇద్దరు మంత్రులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడమే తప్ప అండగా నిలవలేదని విమర్శించారు.నిమ్స్ ఆస్పత్రికి అంబులెన్స్ లో బాధితులను తీసుకొని వెళితే వారు చేర్పించుకోక అటు ఇటు తిప్పడంతోనే పలువురు చనిపోయినట్లు ఆయన వెల్లడించారు. బాధితులకు న్యాయం చేయకపోతే కుటుంబాలతో కలిసి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేలా కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ రంగా రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సింగం శ్రీకాంత్, ఖలీమ్, వెంకటేష్ యాదవ్, షరీఫ్, నరసింగ రావు,శ్రీనివాస్,ఖదీర్ సుధాకర్ రెడ్డి, బాలరాజ్ ,లక్ష్మం , శివ సాగర్,జనార్దన్ రావు,నాగేశ్వర్ రావు,రాజు, నాగభూషణం, కళ్యాణ్ , శంకర్ గౌడ్,రాములుగౌడ్, చంద్రశేఖర్ గౌడ్ , మహేందర్ రెడ్డి ,వెంకటేశ్వర్ రావు , నర్సింహా,విష్ణు,లక్ష్మి,శ్యామల, సరస్వతి,నర్సమ్మ పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమం





**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం మరియు ఇతర న్యాయపరమైన విషయాల గురుంచి అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి శ్రీమతి సౌజన్య,అడ్వొకేట్లు సుధీర్,బాబు విచ్చేసారు. కళాశాల సిబ్బంది డాక్టర్ సిద్దులు,శకుంతల,సరవయ్య,సావిద్య, రాజిరెడ్డి,శంకరయ్య మరియు విద్యార్థులు , కస్తూర్బా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కానుకుంటలో ఘనంగా అంతర్జాతీయ జనాభా దినోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:గుమ్మడిదల మండలం పరిధిలోని కానుకుంట గ్రామంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని సందర్భంగా జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు,విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రమేష్ జనాభా పెరుగుదలను అరికట్టాల్సిన ఆవశ్యకత, చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీరజ ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## పరిహారం అందేది ఎప్పుడు...?

### భూ సేకరణలో ఉన్న ఉత్సాహం పరిహారం అందించడంలో ఉండదా
### చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/అసైన్ రైతుల నుంచి భూములు సేకరించడంలో చూపిన ఉత్సాహాన్ని అధికారులు భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో చూపడం లేదని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు,ఫసల్వాది,ఆరుట్ల, ఇంద్రకరణ్, కంది గ్రామాలలో ఎచ్ ఏం డిఏ మోడల్ లే ఔట్ వేసేందుకు ల్యాండ్ పూలింగ్ జరిగింది,భూములు సేకరించగా అందులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 600 గజాలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఇప్పటి వరకు వారికి హక్కు పత్రాలు ఇవ్వలేదని పేర్కొన్నారు,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూ తమకు అందాల్సిన పరిహారం అందించాలని అర్జీలు పెట్టిన పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు,దశాబ్దాలుగా అసైన్డ్ ల్యాండ్ నమ్ముకొని జీవన ఆధారాన్ని గడిపిన పేద రైతులు ఇప్పటికి పరిహారం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు,ల్యాండ్ పూలింగ్ కోసం భూములు కోల్పోవడంతో రైతులకు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా రైతులకు అందాల్సిన రైతు బంధు, రైతు భీమా పథకాలు రావడం లేదు ల్యాండ్ పూలింగ్ తో రైతుల నుంచి భూముల పత్రాలను లాక్కొని ఇప్పటి లే ఔట్ వేయలేదని రైతులు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని అన్నారు,ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించాలని,లేదా వారి భూములు వారికి అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 11 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన, జోగిపేటలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, జిల్లా అధ్యక్షుడు ఏ మానేయ, ఆధ్వర్యంలో, ( పి ఆర్ టి యు టి ఎస్ ) సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు, జిల్లా అధ్యక్షులు ఏ,మానేయ్య, మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు సాధించే ఏకైక సంఘం (పి ఆర్ టి యు) మాత్రమేనని రాష్ట్రంలో అగ్రసేని ఘనంగా ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పదోన్నతులు బదిలీలు జరపడంలో, క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు, ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నేర్పుతో సర్వీస్ రూల్స్ హెల్త్ కరాడ్స్, మెరుగైన పిఆర్సి, పెండింగ్ బిల్లు సాధనకై రాజీలేని పోరాటం పిఆర్టియు చేస్తుందని, ప్రస్తుత పరిస్థితులలో పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను, బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు, శ్రీమతి రజితలీల, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మంజీయనాయక్, అనిల్ కుమార్, జనార్ధన్ రెడ్డి, పి, సుభాష్, బీబీ,శ్రీనివాస్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు...

# జెండాను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 11 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట పట్టణంలో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు, గుర్తుతెలియని వ్యక్తులు నీలి జెండా తీసివేసి, జెండాను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ,దళిత సంఘాల నాయకులను, అవమానించే విధంగా చేశారు, ఈ విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ చౌక్ వద్దకు చేరుకొని, అక్కడ పెట్టినటువంటి జెండాను తొలగించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నీలి జెండాను ఎగరవేయడం జరిగింది, అనంతరం ఇట్టి విషయం గురించి జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, తక్షిణమే జండా తీసివేసిన వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, జోగిపేట ఎస్ఐకి ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం, మరియు దళిత సంఘాల, నాయకులు పాల్గొనడం జరిగింది......


# కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

## అసత్య ప్రచారం సరికాదు

## కాంగ్రెస్ నాయకులు కందుల మోహన్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 11 :** అసత్య ప్రచారం చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు కందుల మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్రాంతి భవన ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తాను డబ్బులు అడిగినట్టు బాలరావుపేట గ్రామానికి చెందిన ఓ మహిళ ఆరోపణల్లో నిజం లేదన్నారు. కొందరు తమ రాజకీయాలకు సామాన్యులను రెచ్చగొట్టొద్దని అందరికి విడతల వారీగా అందజేస్తామన్నారు.అనతరం ఆర్ టి ఓ నెంబర్ అంకతి శ్రీనివాస్ మాట్లాడుతూ...మాజీ సర్పంచ్ కందుల మోహన్ పై అసత్య ప్రచారాలు చేయిస్తున్న వారి వదిలిపెట్టే ప్రసక్తి లేదని త్వరలో వారిపై తగిన చర్య తీసుకుంటామని అన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు ఎక్కడైనా డబ్బులు వస్తే వారిని వదలమని,ఇలాంటి అసత్య ప్రచారాలు చెసేవారు మానుకోవాలని హెచ్చరించారు, అనంతరం మండల అధ్యక్షులు పింగిలి రమేష్ మాజీ సర్పంచ్ పై కొందరు వారిపై ఇటుక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బలరాంపేట్ గ్రామానికి సుమారు రెండు కోట్ల నిధులతో రోడ్డు పనులు, పాఠశాల, గ్రామానికి సంబంధించిన వివిధ రకాల పనులను చూసి చూడలేక బిజెపి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు మోహన్ పై అసత్య పచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు, అనంతరం పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్ మాట్లాడుతూ... పట్టణంలో గాని గ్రామాలలో కానీ కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలు అని తేడా లేకుండా ప్రతి ఒకరికి కాంగ్రెస్ ప్రభుత్వం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. మాకుమాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవ వేడుకలకు హాజరైన చల్మెడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని ముత్తడిపోచమ్మ తల్లికి తూర్పు వాడ మున్నూరు కాపు కులస్తులు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఆలయ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించగా ఈ వేడుకలకు వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ నాయకులు ఏనుగు మనో రెడ్డి కూడా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తూర్పు వాడకట్టు మున్నూరు కాపు కులస్తులు పాడి పంట, వ్యాపారాలు, వారి కుటుంబాలు చల్లగా ఉండాలని ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు కొండ కనకయ్య, కొండ నరసయ్య, నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, లైశెట్టి మల్లేశం, గోస్కుల రవి, మల్లారం తిరుపతి, ఇంగే కుమార్, రవిచంద్ర గౌడ్, రాజేందర్, పోతు అనిల్ కుమార్, సందీప్, రాకేష్, సాయి పటేల్, ఉమర్, వేణు, నాగరాజు, బోనాల మహోత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# 2 వ సారి రాష్ట్రం మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ దేవయ్య పటేల్ కు ఘన సన్మానం.

## వేములవాడ లో పెద్ద ఎత్తున త్వరలో బీసీ ప్రతినిధుల సదస్సు.

## బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాష్ట్రం మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన కొండ దేవయ్య పటేల్ను, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నుకోవడం పట్ల వేములవాడలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం నేతలు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జరిగిన బిసి ముఖ్య నేతల సమావేశంలో కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ బీసీల సాధికారిత లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. త్వరలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ ప్రతినిధులతో వేములవాడలో పెద్ద స్థాయిలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర, కేంద్ర స్థాయి బీసీ నాయకులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

42% బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై స్పందన.



ఈ సందర్భంగా బీసీ సాధికారికత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ ఆర్డినెన్స్ నిర్ణయం సంతోషకరం అని పేర్కొన్నారు. అయితే ఈ ఆర్డినెన్స్ చట్టబద్ధతపై న్యాయవాదుల్లో సందేహాలు నెలకొన్నాయి అని చెప్పారు.

అసెంబ్లీలో తీర్మానం చేసిన బిల్లులను గవర్నర్ ఆమోదించి, రాష్ట్రపతికి పంపినప్పటికీ, వాటిని పక్కన పెట్టి తిరిగి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలన్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని నిపుణులు అభిప్రాయపడుతున్నారని నరేందర్ వివరించారు. అలాగే తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చితేనే శాశ్వత చట్టబద్ధత సాధ్యమని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి.

ఎటు చేసిన, బీసీలకు న్యాయబద్ధంగా 42% రిజర్వేషన్లు అమలు అవ్వాలన్నదే తమ ఆకాంక్ష అని, కోర్టులో న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎన్నికల ప్రక్రియ నిలుపుదల కాకుండా ప్రభుత్వమే సక్రమమైన, శాస్త్రీయమైన చర్యలు తీసుకోవాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సమరానికి బిజెపి సిద్ధం.

## బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు బురుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కొరకై సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంబరానికి బిజెపి సిద్ధమని, అలాగే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల గురించి, అభివృద్ధి పనులపై ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు తెలియజేయాలని సూచించారు. పక్క ప్రణాళికతో ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. మండల కార్యవర్గ విస్తీర్ణంలో భాగంగా మండల అధికార ప్రతినిధిగా సుంకరి నరేందర్ను నియమించడం జరిగిందని తెలిపారు.



అదేవిధంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ మొత్తంలో ప్రధాని మోడీ కానుకగా విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసే ప్రక్రియలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, ఉప సర్పంచ్ ఆవునూరు తిరుపతి, ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, ఉపాధ్యక్షుడు పల్లికొండ నారాయణ, కార్యదర్శి చిందం కుమార్, భూత అధ్యక్షులు ఆడెపు విజయ్, కల్లెట్ల నరేష్, జంగం నరేష్, లక్క బత్తుల సురేష్, బండ గోపాల్, సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్, సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్, శెట్టి పెల్లి రవి కిషోర్, ఉప్పుల గౌతం, సామోజు గౌతం, పోగుల రాకేష్, దుద్దేటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ పట్టణ బిజెపి నేతలు ప్రత్యేక పూజలు చేశారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న సిరిసిల్ల బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు ప్రతాప్ రామకృష్ణ, బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, హిందూ సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నారని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హిందూ సమాజం కోసం, అనునిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి.

**కోనరావుపేట మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత.**

**కనీస వేతనం 10,000 రూపాయలు అమలు చేయాలి.**

**జిల్లా మధ్యాహ్న భోజన రంగం సంఘం సిఐటియు డిమాండ్.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కోనరావుపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. గత నాలుగు నెలల నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, మరియు మెస్ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులు, అలాగే గౌరవ వేతనం రాక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు 18 నెలలు కావస్తున్న కూడా ఇచ్చిన మాట ఏదైతే ఉందో కనీస వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు అమలు చేస్తామని మాట తప్పింది. పలు సందర్భాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, నిరసనలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం కార్మికుల విషయంలో నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తుంది. మరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పనులకు, అనేక రంగాలకు నిధులు కేటాయిస్తున్న సందర్భంలో పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజు అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులు పెట్టుబడి పెట్టి పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్న కూడా మరి కార్మికుల విషయంలో ఈ రకంగా వ్యవహరించడం ప్రభుత్వాలకు సిగ్గుచేటుగా భావించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా మేము ఇక అప్పులు తెచ్చి వండి పెట్టడం మా వల్ల కాదు అని చెప్పి అనేక మండల, గ్రామాలలో మధ్యాహ్న భోజన పని మానివేస్తామని చెప్పి ఆందోళన చేస్తున్నారు. మరి అదే జరిగితే పిల్లల పరిస్థితి ఏమిటి, ఒకసారి ప్రభుత్వ ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా సిఐటియు మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల మధ్యాహ్న భోజన కార్మికులు, బలమణి, సుజాత, లావణ్య, కవిత, అనురాధ, పద్మ, లక్ష్మి, వసంత, సత్తవ్వ, శంకరవ్వ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసిన సందర్భంగా రూరల్ కాంగ్రెస్ పార్టీ సంబరాలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రోజు ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన సందర్భంగా, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, సంబరాలు నిర్వహించడం జరిగింది.

సామాజిక న్యాయం కోసం బీసీ రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసే అందర్నీ భుజం తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, మరియు మంత్రివర్గానికి వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, సోమినేని కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకర్, వేములవాడ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, జాగిరి సురేష్, తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామల రాజు, రాకేష్, గణేష్, ఈర్య నాయక్, దేవరాజు, సుధీర్, రాజు నాయక్, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన అంగన్వాడీ టీచర్ మృతి.

# మద్దిమల్ల గ్రామంలో విషాదఛాయలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామం శోకసముద్రంలో మునిగింది. ఈనెల 7వ తేదీన జరిగిన ప్రమాదంలో గాయపడిన అంగన్వాడీ టీచర్ మా జోజు స్వరూప చికిత్స పొందుతూ మృతి చెందింది.

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రంగా గాయపడిన స్వరూపము వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆమె తుది శ్వాస విడిచింది.

ఈ సంఘటనతో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆమె మృతి పట్ల సహోద్యోగులు, గ్రామస్తులు దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు.

# రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ఆషాఢ మాసం బోనాలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉద్యోగులు రాజన్న ఆలయంలో కోడె మొక్కు మరియు స్వామివారికి అభిషేకం నిర్వహించిన తర్వాత వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలోని యూనియన్ ఆఫీసు నందు బోనం, పుణ్యవచనం, మరియు అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి అంగరంగ వైభగంగా, డప్పు, చప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్లి శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, హరిమిందర్ సింగ్ రాగి శ్రీనివాస్, కరీంనగర్ టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గంగారపు రమేష్, సిరిసిల్ల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఎల్సా ని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి సుదర్శన్, శివ సాయి, జగిత్యాల టీఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డిలతో రాజన్న ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, కార్యదర్శి పురాణం వంశీ, గౌరవ అధ్యక్షుడు అప్పల కిషన్ చంద్, ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, రామ్ కిషన్ రావు, ఏ ఈ ఓలు శ్రావణ్ కుమార్, జయ కుమారి, బి. శ్రీనివాస్ లతోపాటుగా పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, పూజిత శ్రీరాములు మరియు యాదగిరిగుట్ట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# జనాభా నియంత్రణతో సహజ వనరుల సంరక్షణ.

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**ముస్తాబాద్ పి. హెచ్. సి. లో ప్రపంచ జనాభా దినోత్సవం.**

**ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు.**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్, ( ప్రజాబలం ),** జనాభా నియంత్రణతో సహజ వణుల సంరక్షణ సాధ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు. ప్రపంచ జనవ దినోత్సవ సందర్భంగా ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నియంత్రణకు యు ఎన్ డి పి ఆధ్వర్యంలో 1989 లో పలు కార్యక్రమాలకు నాంది పలికారని గుర్తు చేశారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ ( టి ఎఫ్ ఆర్ ) 2.1 కంటే తక్కువ ఉండాలని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ( టి ఎఫ్ ఆర్ ) 1.6 శాతం ఉందని వివరించారు.

జనాభా నియంత్రణతో సహజ వనరులపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణతో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఆహాగాన శిబిరాలు నిర్వహించి, కుటుంబ నియంత్రణతో లాభాలు, లైంగిక విద్య, మహిళలు, విద్యార్థినీలకు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత, వ్యాధులపై వివరించాలని తెలిపారు.

అర్హులైన పురుషులు, మహిళలకు సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తారని వెల్లడించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెంచలయ్య, వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్న జంటలు, ఒకరే సంతానం ఉన్న దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సౌదీలో యువకుడి పై యజమాని దాడి, స్వదేశానికి రాగానే మృతి.



**వేములవాడ టౌన్, ( ప్రజా బలం),** జీవనోపాధి కోసం సౌదీ వెళ్ళిన యువకుడు స్వదేశానికి తిరిగి రాగానే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన రాజు (21) అనే యువకుడు డ్రైవింగ్ పని కోసం పది రోజుల క్రితం సౌదీ దేశం వెళ్లగా, అక్కడ యజమాని గొర్రెలు మేపడం, ఎడారిలో కూలి పనులు చేయించారు. తాను డ్రైవింగ్ పని కోసం వచ్చానని, గొర్రెలు మేపడం కోసం కాదు అని అక్కడ యజమానిని ప్రశ్నించడంతో ఆగ్రహించిన అక్కడి యజమాని రాజు పై దాడి చేశారు. దీంతో రాజు తిరిగి స్వదేశానికి రాగానే కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరాడు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీనితో నూకలమర్రి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి. చేతికి అంది వచ్చిన కొడుకు పరాయి దేశం వెళ్లి, నాలుగు రూపాయలు సంపాదించి కుటుంబానికి అండగా నిలుస్తాడు అనుకుంటే కానరాని లోకాలకు వెళ్లావని తల్లిదండ్రులు రోధించిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com